కరీంనగర్ వార్త

సోమవారం 22, ఆగష్టు 2022 16 పేజీలు

## స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటేలా వజ్రోత్సవాల నిర్వహణ



16లో...

# నాటి రాజకీయాలేవీ?

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** నానాటికీ రాజకీయాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి.. టెక్నాలజీ ఎంత వేగంగా విస్తరిస్తుందో అంతే వేగంగా రాజకీయాల్లోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయడంలో అతిశయోక్తి లేదు. నాడు నాయకుల్లో కనిపించిన ప్రజా సంక్షేమం, నిజాయితీ కనుమరుగయిపాయే.. ఏ కోణంలో చూసినా.. కనుచూపు మేరల్లో నాయకునికి ఉండాల్సిన లక్షణాలు లేకపాయే.. ఒకప్పటి రాజకీయ నాయకులు గల్లీ నుంచి ఢిల్లీ దాకా మంచి పేరును మూటగట్టుకున్న పరిస్థితులుండేవి. నేటి తరం నాయకులు ఆ బాటలో నడవాల్సింది పోయి ఎన్నికల సమయంలో ఓటర్లను, ప్రజలను ప్రసన్నం చేసుకుంటే సరి.. ఇక ఐదేళ్లు అడ్డు అదుపూ లేకుండా అధికారంలో ఉండొచ్చు.. దోచుకోవచ్చు.. దాచుకోవచ్చు అనే భావనలో బ్రతికేస్తూ రాజకీయాలకు కొత్త సమీకరణాలు అంటగట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

- రాజకీయాల్లో కొత్త పుంతలు
- నాడు కనిపించిన నిజాయితీ నేడు ఏమైపాయె
- కుల,వర్గ, మతాల పేరుతో విభజించి పాలన
- డబ్బు లేనిదే నాయకులు కాలేరు
- పదవుల కోసం పాకులాట
- ప్రజల సంక్షేమం మరిచిన కొత్త తరం

2 లో..



## 2.5లక్షల మొక్కలతో వన మహోత్సవ కార్యక్రమ నిర్వహణ

### - కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 2.5లక్షల మొక్కలతో జిల్లాలో హరితహారం కార్యక్రమం కింద వన మహోత్సవం చేపట్టామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు.



16వ పేజీలో...

## హరిత నగరంగా మార్చేందుకు కృషి చేయాలి

2 లో..

### మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** వాతావరణ సమతుల్యత పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం నేపథ్యంలో 75 స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మంచి గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు ఆదివారం హరితహారం మెగా ప్లాంటేషన్‌లో పాల్గొన్నారు.



# నాటి రాజకీయాలేవీ?

మొదటి పేజీ తరువాయి

నాటి రాజకీయాల్లో కుల, మత, వర్గ, ప్రాంతీయ విభేదాలకు తావులేకుండా సుపరిపాలన, ప్రజాసంక్షేమం అందించిన నాయకులెందరో..వారి బాటలో నడుస్తున్నవారు కొందరే.. నేటి తరంలో చాలా వరకు నాయకుల మనుగడే ప్రశ్నార్థకమై ఎప్పుడు రాజకీయాల్లో ఉంటామో.. పోతామో.. అనే భయాందోళనలో బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లబుచ్చుతున్నారు. అధికారం.. పదవులు కాపాడుకునే పనిగా పెట్టుకుంటున్నారు. ఒకనాడు ఎలక్షన్స్‌లో నిలబడిన నాయకుని గుణగణాలు చూసి ఓట్లేసిన ఓటరన్న.. నేడు నాకేమిస్తావ్.. నీకేం కావాలి.. అని నిస్సిగ్గు లేకుండా అడిగే స్థితికి ప్రజాస్వామ్యాన్ని దిగజార్చిన దుస్థితి నెలకొన్న పరిస్థితులున్నాయి. నాయకుడంటే ఆదర్శం.. రోల్‌మోడల్.. దిక్సూచి అన్నమాటను మరిచిన నేటి రాజకీయం కొత్తపుంతలు తొక్కుతోందనే భ్రమలో అధోగతిపాలవుతుందని చెప్పకనే చెప్పవచ్చు... ఒకప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఎంతోమంది ప్రజాప్రతినిధులు.. రాజకీయ నాయకుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండేది. మరి నేడు వ్యక్తిగత దూషణలు, దాడులకు పాల్పడుతూ కుటుంబాలను సైతం రాజకీయాల్లోకి లాగుతూ పబ్బం గడుపుకునే పనిలో రాజకీయనాయకులు ఉన్నారంటే పరిస్థితి ఎంతకు దిగజారిందో స్పష్టమవుతోంది. ఒక ప్రాంతం పేరుతో రాజకీయం గురించి చర్చించాల్సి వస్తే నాడు ఏర్పడిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సైతం ప్రాంత సమస్యల సాధనకై ముడిపడి ఉంది.. అయితే తెలంగాణ కోసం జరిగిన ఈ పోరాటంలో ఎంతో మంది బలిదానాలు, త్యాగాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి నేటికి ఎనిమిదన్నరేళ్లు గడిచినా స్వరాష్ట్రంలో రాజకీయాలు పూర్తిగా వన్‌సైడ్ వార్‌లాగే మారాయి.

**ఉమ్మడి జిల్లాలోనే పెనుమార్పులు:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయాల శైలి పూర్తిగా మారిపోయింది. ఉద్యమాల ఖిల్లాగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లాలో తెలంగాణ ఉద్యమం నుంచి రాజకీయాల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఉద్యమంలో స్వచ్ఛందంగా కదిలివచ్చిన ప్రజలతో ఢిల్లీ పీఠం కూడా దద్దరిల్లింది.. అధికార ప్రతిపక్షాలను సైతం గడగడలాడించిన కరీంనగర్ జిల్లాలో ఎన్నికల విషయానికొస్తే మాత్రం అందుకు భిన్నంగా మారుతుండడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో గతంలో ఏదైనా నియోజకవర్గ అభ్యర్థి మృతి చెందితే ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన పరిస్థితులుండేవి. ఇప్పుడు అందుకు భిన్నంగా సవాళ్లతో బలాబలాలు నిరూపణకు ఉప ఎన్నికలు నిర్వహిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం పరిపాటిగా మారింది. బలాబలాల కోసం కరీంనగర్ జిల్లాలో ఓ నియోజకవర్గ ఉప ఎన్నికలే అందుకు తార్కాణంగా నిలిచాయి. కరీంనగర్ జిల్లాలో గతంలోనూ రాజీనామాలు చేసిన స్థానాల్లో తిరిగి అదే అభ్యర్థులను ప్రజలు గెలిపించి ఉద్యమ కాంక్షను చాటిచెప్పారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేకపోగా కుల రాజకీయాలు.. మత రాజకీయాలు.. పార్టీలు మారడం.. పదవుల కోసం పాకులాడడం.. ఎన్నికల సమయంలో సీట్లు కొనుక్కోవడం.. ఆ తర్వాత ఓట్లు కొనుక్కోవడం.. గెలిచిన తర్వాత ఆస్తులు కూడకట్టుకోవడం వంటివి సర్వసాధారణంగా జరుగుతూనే ఉన్నాయంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మార్పు రావాల్సింది.. ప్రజల్లోనా.. ప్రజాప్రతినిధుల్లోనా అనే చర్చ కొనసాగినప్పుడు అది ఓటర్లతోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందంటున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ తెలుసుకున్నప్పుడే రాజకీయాల్లో సమూలమార్పులు సాధ్యమవుతాయి. మరి ఆ మార్పు దిశగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు ఆలోచిస్తారో లేదో చూడాలి మరి.

# హరితనగరంగా మార్చేందుకు కృషి చేయాలి

**– మంత్రి గంగుల కమలాకర్**



స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 14వ రోజు నగరంలోని 16వ డివిజన్ పరిధిలో గల పద్మనగర్‌లో డబుల్ బెడ్‌రూం నివాస గృహాల సమీపంలోని మియావాకీ ప్లాంటేషన్ వద్ద మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, కమిషనర్ ఇస్లావత్, స్థానిక కార్పోరేటర్ బోనాల శ్రీకాంత్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వజ్రోత్సవాల సంధర్బంగా మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ఒక్క రోజే నగరపాలక సంస్థ ద్వారా పెద్ద సంఖ్యలో సిబ్బంది మొక్కలు సంరక్షణ చర్యలు చేపట్టారు. కరీంనగర్ నగరాన్ని హరిత నగరంలో మార్చుతామన్నారు. నగర ప్రజలు హరిత నగరం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పనులను నాటి వాతావరణ సమతుల్యతను కాపాడాలన్నార. పర్యావరణ పరిరక్షించి భావితరానికి స్వచ్ఛమైన వాతావరణం అందించాలన్నారు. ఈ కార్యక్రంలో నగర పాలక సంస్థ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన కలెక్టర్



**జనగామ, ఆగస్టు21, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాల దిస్వప్తాహ వేడుకలను పురస్కరించుకుని వనమహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మొక్కలునాటారు. ఆదివారం జనగామ మున్సిపాలిటీ పరిధిలోని షామిర్‌పేట రహదారిలో ఏర్పాటు చేసిన డివైడర్లలో కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం వడ్లకొండ వద్ద ఉన్న విద్యుత్ కేంద్రంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలోఎంపీపీ కళింగరాజు, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, వడ్లకొండ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

**–కొడకండ్లలో..:** మండలంలోని రామవరం గ్రామంలో సర్పంచ్ మందుల శిరీష-మల్లేశ్ ఆధ్వర్యంలో వనమహో త్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ కార్యక్రమానికి హాజరై మొక్కలునాటారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ వైస్‌చైర్మన్‌మేటి సోమరాములు, మండల యూత్ అధ్యక్షుడు సతీ ష్, వార్డుసభ్యులు ఆశయయ్య, పులిగిల్ల కుమా ర్, నాయకులు తండా అంజనేయులు, ఫీల్డ్ అసిస్టెం ట్ మహేందర్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పలిమెల శివారులో పులి..!

**పలిమెల, ఆగష్టు 21, ప్రభాతవార్త**

పలిమెల మండలకేంద్రంలో ఆదివారం రోజు ఉదయం పొలం పనులకు వెళ్లిన రైతులకు పులి కనిపించినట్లు గ్రామస్థులు తెలిపారు. దీంతో సమాచారం తెలుసు కున్న అటవీ అధికారులు అడవిలోకి వెళ్లి పులి పాదముద్రలను గుర్తించారు. పులి పాదముద్రలు అన్నట్లుగా ఆనవాళ్ల లభిం చినట్లు అటవీ అధికారులు తెలిపారు. పశు వుల కాపారులకు కూడా పశువులు మేత వేసే సమయంలో ఒక్కసారిగా బెదిరి చెల్లా చెదురు అయిపోయాయని తెలిపారు. పశు వుల కాపారులు, పలిమెల చుట్టూ గ్రామా ల ప్రజలు, రైతులు అడవిలోకి అవసరం నిమిత్తం వెళ్లకూడదని అటవీ శాఖ రేంజ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.



# జీడికల్ దేవాలయంలో రూ.4కోట్లతో ఆర్చిగేటు నిర్మాణం

- దేవాలయ ప్రధాన రహదారి అభివృద్ధి
- జీడికల్ దేవాలయానికి అభివృద్ధిచేసే అవకాశం రావడం అదృష్టం
- శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- రాముడిపేరు చెప్పి కొందరు మతవిద్వేషాలు రెచ్చగొడుతున్నారు



**లింగాలఘణపురం, ఆగస్టు21, ప్రభాతవార్త:** మండలంలోని జీడికల్ శ్రీవీరాచల జీడికంటి సీతారామచంద్రస్వామి వారి దేవాలయం ఎంతో మహిమాన్వితమైనది. జగత్‌ప్రసిద్ది చెందిన ఈ దేవాలయ అభివృద్ధికి అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతం అని వరంగల్ ఉమ్మడి జిల్లాస్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి జీడికల్లు దేవాలయానికి ఆర్చిగేటు నిర్మాణం, దేవాలయ రోడ్డు అభివృద్ధికి నాలుగుకోట్లు నిధులు మంజూరు చేశారు. ఆయా పనులకు ఆదివారం ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు దేవాలయ పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు లింగాల ఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనస్వాగతం పలికారు. వీరాచల శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఎమ్మెల్సీ పోచంపల్లి దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది మే 9వ తేదీన ఎమ్మెల్యే కోరిక మేరకు జీడికల్ దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుకుంటున్నట్లు తెలిపారు. ఆదేవుడి ఆశీస్సులతో ఇక్కడికి రావడం నా అదృష్టం అన్నారు. 200ఏళ్ల నుంచి ఈ ఆలయానికి గుర్తింపు ఉందని, సీఎం కేసీఆర్ వచ్చాకే దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నారన్నారు. ధూప దీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను సైతం అభివృద్ధి చేస్తున్నారన్నారు. యాదగిరి గుట్ట అత్యంత వైభవంగా తయారైందని, భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని, ఇదేక్రమంలో జీడికల్ దేవాలయాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాం అన్నారు. దేవాలయ భూములపై సర్వే చేపట్టామని, అభివృద్ధికోసం మాస్టర్‌ప్లాన్ కూడా రూపొందించామన్నారు. యాదాద్రికి ఎలా పేరు వచ్చిందో ఈ జీడికల్‌కు అలా రావాలని, తెలంగాణలో ఈ పేరు మార్మోగాలని, అన్నిప్రాంతాల నుంచి వచ్చేలా జాతర జరిపేలా కృషిచేస్తానన్నారు. 44ఎకరాల్లో దేవాలయం, కళ్యాణ మంటపం, పార్కు, పార్కింగ్ ప్రదేశాలు, షాపింగ్ కాంప్లెక్స్ కోసం మాస్టర్‌ప్లాన్‌రూపకల్పన, మూడేళ్లలో పనులు పూర్తిచేసేందుకు కృషి చేస్తామని, దశలవారిగా నిధులు సమకూర్చి 50కోట్ల రూపాయలతో పూర్తిస్థాయి అభివద్ధి చేస్తామన్నారు. దీంతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, డబుల్‌రోడ్డు కూడా మంజూరు చేయించేలా కృషి చేస్తానని, సీసీరోడ్లు కూడా చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. శ్రీరాముడి పేరుచెప్పే నాయకులు భద్రాద్రికి, యాదాద్రికి రూపాయి ఇచ్చింది లేదని, పోనీ జీడికల్ రాముల వారి దేవాలయాన్ని పట్టించుకున్నారా ప్రజలు ఆలోచించాలని, చిచ్చుపెట్టడం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం ప్రజల సెంటిమెంట్‌తో ఓట్లు దండుకోవడం తప్ప వాళ్లు చేస్తున్నదేమిటన్నారు. జీడికల్‌గ్రామంలోని రామచంద్రస్వామి ఆలయానికి స్థానిక ఎమ్మెల్యే అభిమాన నాయకులు రాజయ్యతో రావడం సంతోషకరమని, లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ఈవిషయంలో చొరవ చూపి ఆహ్వానించడం అభినందనీయం అన్నారు. ఎంపీపీ, వైస్‌ఎంపీపీ, సర్పంచ్, ఆలయ చైర్మన్, ఈవోకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోఎంపీపీ చిట్లజయశ్రీ ఉపేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బస్వగానిశ్రీనివాస్, నియోజకవర్గ వర్ ్క చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దూసరి గణపతి, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ కిరణ్‌యాదవ్, సర్పంచ్ రాజు, ఆలయ చైర్మన్ బోయిని రాజు, సిద్దుగౌడ్ వివిధ గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఎవరు ఏమిటో మంథని ప్రజలకు అన్ని తెలుసు

### - మా నాయకుడు మాకు సంస్కృతిని నేర్పాడు
### - కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలో టిఆర్ఎస్ నాయకుల వ్యవహారశైలీ ఏలాంటిదో వారి ఆరాచకాలు ఏలా ఉంటాయో తాము ప్రజలకు చెప్పాలి ్స న అవసరం లేదని ప్రజలకు అన్ని తెలుసునని అందుచేతనే గతంలో తగిన విధంగా బుద్దిచెప్పారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలో అవినితీ, అక్రమాలు, హత్యా రాజకీయాలు ఎవరు చేశారు ఎవరు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని తెల్లకాగితం లాంటి తమ నాయకుడు శ్రీధర్‌బాబును విమర్శిస్తే పుట్టగతులు లేకుండా పోతాయని వారు అన్నారు. ఇటీవలి కాలంలో పత్రికల్లో, మీడియాలో వచ్చిన ఆరోపణలపైన దమ్ముంటే ప్రభుత్వాన్ని విచారణ జరిపించాలని కోరాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవలి కాలంలో మంథని ప్రాంతంలో వరదలు వచ్చిన సమయంలో ప్రజలకు అండగా ఉండాల్సి న ప్రజాప్రతినిధులుగా ఎటుపోయారని వారు ప్రశ్నించారు. వరదల సమయంలో రాత్రి పగలు తేడా లేకుండా నియోజకవర్గం ప్రజలకు అండగా నిలిచి వారికి సహాయక చర్యలతోపాటు సహాకారాన్ని అందించిన ఘనత ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు దక్కుతుందన్నారు. ప్రశాంతంగా ఉన్న మంథనిని బొందల గడ్డగా మార్చింది జడ్పీచైర్మన్ కాదా అని వారు అన్నారు. గతమూడు సంవత్సరాల నుండి వరదల మూలగా నష్టపోయిన రైతాంగానికి ఎందుకు పరిహారం ఇప్పించలేదని కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా ముంపుకు గురైన ప్రాంతాల వారికి ఎందుకు ప్యాకేజీని ఇంత వరకు ఇప్పించలేదని వారు అన్నారు. జడ్పీచైర మ్మన్ పుట్ట మధు అనుచరులు తమ నాయకునిపైన అసభ్యకరంగా మాట్లాడటం వారి విజ ్ఞతకే వదిలేస్తున్నామని తాము అంతతకన్నా ఎక్కువగా మాట్లాడగలమని కాని తాము నిజాయితీగల నాయకుని వద్ద పనిచేస్తున్నామని మాకు తమ నాయకుడు సంస్కారం నేర్పాడని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డివిజన్ ఎస్సీ సెల్ అద్యక్షుడు మంథని సత్యం, నాయకులు మద్దెల రాజయ్య, తోకల మల్లేశ్, వేల్పుల పోచం, అక్కపాక సదయ్య, బర్ల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, మంథని కరుణ కృష్ణ, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు సమరభేరికి తరలివెళ్లిన మంథని బిజెపి శ్రేణులు

మంథని - ప్రభాతవార్త



మునుగోడులో బిజెపి అగ్రనాయకుడు అమిత్‌షా ఆధ్వర్యంలో జరిగిన బిజెపి సమరభేరికి ఆదివారం మంథని నుండి రాష్ట్ర బిజెపి నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో సునిల్‌రెడ్డి జెండావూపారు. ఈ సందర్భంగా సునిల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడులో జరిగి ఉప ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాదిస్తుందన్నారు. అదేవిధంగా మునుగోడు సభకు మంథని నుండి భారీ సంఖ్యలోకార్యకర్తలు తరలివెళ్లారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఘనస్వాగతం పలుకనున్నట్లు అదేవిధంగా మునుగోడులో టిఆర్ఎస్ ఓటమిపాలు కావటం ఖాయమని కెసిఆర్‌కు తెలిసిపోయిందని అందుచేతనే పొత్తుల కోసం పాకులాడుతున్నాడని ఆయన అన్నారు. ఈ కార యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు వేల్పుల రాజు, పట్టణ అద్యక్షుడు ఎడ్ల సదాశివ్, నాయకులు కోరబోయిన మల్లికార్జున్, టి. రాజు, ఊదరి కొమురయ్య,తోట్ల రాజు, సమర, విజయ్, ఎడ్ల సాగర్, రిత్విక్, కీర్తిసాయి, తిప్పని తిరుపతి,చింటు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటీ పర్యావరణాన్ని కాపాడాలి

### సర్పంచ్ చల్ల నారాయణ


ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మడలం అనంతారం గ్రామంలో స్వతంత్ర భారత వజ్రోత్స వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటిఆర్ .తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మేన్ రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు ఈ రోజు మండల సర్పచ్‌ల పోరం అధ్యక్షుడు చల్ల నారాయణ అద్వర్యంలో అనంతారం గ్రామంలో మెగా ప్లాంటేషన్ లో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడు చల్ల నారాయణ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి పర్యావరణాన్ని కాపాడాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గ సభ్యులు ఎంపీటీసీ.ఉపసర్పంచ్ గ్రామ ప్రజలు పెద్దలు పాల్గోన్నారు

## కాంగ్రెస్ లో చేరిన బిజేపి నాయకుడు

చొప్పదండి ప్రబాతవార్త:



మండల పరిధిలోని పెద్దకుర్మపల్లి గ్రామానికి చెందిన బిజేపి నాయకుడు న్యాయవాది బొడపట్ల రాజేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఆయన వెంట అదే గ్రామానికి చెందిన కూకట్ల రాజేష్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తమవంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## మునుగొడు సభకు తరలిన బిజేపి నాయకులు

చొప్పదండి ప్రబాతవార్త:

చొప్పదండి పట్టణం నుండి మునుగొడ సమరబేరి సభకు బిజేపి నాయకులు తరలివెళ్లారు. కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా పాల్గోనున్న ఈ సమరబేరికి పట్టణం నుండి పలువురు నాయకులు తరలివెళ్లారు. ఈ మేరకు బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ పట్టణశాఖ అద్యక్షులు బత్తిని ప్రశాంత్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి మాచర్ల శశికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్లమల్లేష్, నాయకులు గుండేటి శివశంకర్, తదతరులు పాల్గోన్నారు.

## వజ్రోత్సవ వేడుకల్లో మొక్కలను నాటిన సర్పంచులు


రామగిరి-ప్రభాతవార్త



75వ, భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో వేడుకల్లో భాగంగా రామగిరి మండలంలోని పన్నూరు, రత్నాపూర్, నాగేపల్లి, కల్వచర్ల తదితర గ్రామాల్లో ఆయా సర్పంచుల ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలను నాటారు. వివరాలల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని పన్నూరు, రత్నాపూర్, నాగేపల్లి, కల్వచర్ల తదితర గ్రామాల్లో 75వ, భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో వేడుకల్లో భాగంగా ఆదివారం ఆయా గ్రామాల్లోని సర్పంచులు అల్లం పద్మ, పల్లె ప్రతిమ, కొండవేన ఓదేలు యాదవ్, గంట పద్మల ఆధ్వర్యంలో హరితహారంలో కార్యక్రమం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ రమేష్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సూచించారు. ఈ వేర్వురు కార్యక్రమాల్లో ఎంపిఓ కాటం భాస్కర్, ఆర్ఐ రాజబాబు, పన్నూరు కార్యదర్శి ఆకాష్, నాగేపల్లి ఇంచార్జి కార్యదర్శి పోశం, తదితరులున్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండల కేంద్రంలో వైఎస్ఆర్ తెలంగాలణ పార్టీ జిల్లా అధ్యక్షులు చోక్కాల రామ్ సమక్షంలో చేరిన యువకులు రానున్నది తెలంగాణ లో వైఎస్ఆర్ షర్మిల రాజ్యం అని తెలంగాణలో జరుగుతునఅవినీతి రహిత రాజ్యాన్ని స్థాపించి ప్రతి సమస్యలు పరిష్కరించి ముదుండి పోరిడుతమని.అన్నారు ఈ రోజు మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతోనేఈ రోజు ఇల్లంతకుంట మండలంలోని పలువురు యువకులు మా పార్టీ లోచేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికర ప్రతినిధి అనుముల శ్రీకాంత్ రెడ్డి.మ్యాన లక్ష్మినారామణ.కదిరి అనిల్.గజ్జల దేవరాజు సామి.సురేష్ అంజయ్య కానుకయ్య. మహేష్.గణేష్. రాజు. అశోక్. మల్లేష్. వేంకటెష్ బాలలింగం.రాజు తదిలరులు పాల్గోన్నారు

## అడవిశ్రీరాంపూర్ ఇసుకలారీలతో ఇబ్బందులు పడుతున్న ఎక్లాస్‌పూర్ విద్యార్థులు


మంథని రూరల్- ప్రభాతవార్త



ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ ఇసుక క్వారీ నుండి అధిక లోడ్‌తో వచ్చే ఇసుకలారీలతో ఎక్లాస్‌పూర్ గ్రామంలోని విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీనిపైన ఎన్నిసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవచ్చినను పట్టించుకోవటం లేదని ఇసుకలారీలను నియంత్రిచకపోతే గ్రామస్థులతో ఆందోళన చేయటానికి సిద్దంగా ఉన్నామని గ్రామ సర్పంచ్ చెన్నవేన సదానందం తెలిపారు. అడవిశ్రీరాంపూర్ నుండి ఇసుక క్వారీనుండి వచ్చే భారీ లారీలు అధికలోడ్‌తో రావటంతో పాటు గ్రామంలో వేగాన్ని తగ్గించుకోకుండా స్పీడ్‌గా వెలుతుండటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పాఠశాల సమయంలో చిన్నపిల్లలు విద్యార్థులు స్కూల్‌కు వెళ్లటానికి భయపడుతున్నారని పాఠశాల ప్రారంభ సమయంలో ముగింపు సమయంలో లారీలను నియ ంత్రించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అడవిశ్రీరాంపూర్ ఇసుకక్వారీనుండి వచ్చే లారీలను ఎక్లాస్‌పూర్ గ్రామం వద్ద వేగాన్ని నియంత్రించే విధంగా అధిక లోడ్ లేకుండా వచ్చేవిధంగా చూడాలని ఆయన అధికారులను కోరారు.

## వధూదరులను ఆశీర్వదించిన వోరగంటీ

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలం కేంద్రానికి చెందిన ఎర్రోజు వెంకటరామ బ్రహ్మచారి స్వప్న. కూతురు శ్వేత మణికంఠచారి వివాహ నికి హజరై నూతన ఆశీర్వదించారు.గాలిపల్లి గ్రామనికి చెందిన సింగిరెడ్డి వీరారెడ్డి వసంత కుమార్తె వివాహ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆహరభద్రత కమీషన్ సభ్యులు వోరగంటీ ఆనంద్ హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు టిఆర్ఎస్ కార్యకర్తలు స్తానిక ప్రజాప్రతినిధులు వోరగంటి యువసేన నాయకులు తదితరులు పాల్గోన్నారు

# బంగారు తెలంగాణలో బానిస బతుకులు మాత్రం మారడం లేదు

**- విఆర్ఎల సంఘం జిల్లా కో కన్వీనర్ ఎడవేన అంజయ్య**

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



బంగారు తెలంగాణలో గ్రామ సేవకుడు అనే పేరు నుంచి గ్రామ రెవెన్యూ సహాయకుడు అనే పేరు మాత్రమే మారిందని, బానిస బతుకులు మాత్రం మారడం లేదని విఆర్ఎల సంఘం జిల్లా కో కన్వీనర్ ఎడవేన అంజయ్య అన్నారు. హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె 28వ రోజు ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం విఆర్ఎలకు గౌరవ వేతనం మాత్రమే ఇస్తున్నారని, ఈ వేతనం కుటుంబ పోషణకు భారం అవుతుందని, అప్పులు చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ ప్రగతి భవన్, అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు పే స్కేల్, పదోన్నతులు, వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి ఐదున్నర సంవత్సరాలు అయిన మోక్షం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ హామీలన్నింటిని నెరవేర్చాలని వేడుకున్నారు. నేడు జిల్లా కేంద్రంలో జరిగే పే స్కేల్ జాతరకు జిల్లా విఆర్ఎలు అందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో మండల విఆర్ఎల అధ్యక్షుడు ముసుకుల శివ కుమార్, ప్రధాన కార్యదర్శి కూరాకుల రాజు, ఉపాధ్యక్షుడు ఊదరి నాగరాజు, మండల విఆర్ఎలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఇంటింటా మొక్కలు నాటి హరితహరం విజయవంతం చేయాలి

**-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మెట్‌పల్లి మున్సిపల్



కార్యాలయ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఎల్ఐసి కార్యాలయం ముందు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదివారం మొక్కలు నాటి హరితహర కార్యక్రమం ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు హరితహర కార్యక్రమం జరిగిందని పట్టణ, గ్రామీణ నియోజకవర్గ ప్రజలుప్రతి ఒక్కరు ఇంటింటికి మొక్కలు నాటి హరితహారం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కమీషనర్ సమ్మయ్య, కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, కిషోర్, గంగాధర్, మన్నెఖాన్, మార్గం గంగాధర్, ఆర్పిలు, మున్సిపల్ ఆధికారులు, ఎల్ఐసి సిబ్బంది పాల్గొన్నారు.

## జోగిన్‌పల్లి ఎల్లమ్మ అలయంలో చోరీ

<u>కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:</u>



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామ ఎల్లమ్మ అలయంలో గుర్తు తెలాయని వ్యక్తులు శనివారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. ఆలయ పూజరి తెలిపిన వివరాల ప్రకారం ఉదయం ఆలయ పూజరి వెళ్ళేసరికి ఆలయం తలుపులు బద్దలు కోట్టి, హుండీ తాళం పగుల గొట్టి ఉండటాన్ని గమనించినట్లు పేర్కొన్నాడు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ ఆలయ కమిటి సభ్యులు సమాచరం ఇచ్చన్నారు. అమ్మవారి ముక్కు పుడక,పుస్తే,వెండి ఆభరణాలతో పాటు సూమారు రూ. 90వేట నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. దీంతో కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో గ్రామ సర్పంచ్‌దుంపల నర్సు రాజనర్సయ్య పిర్యాదు చేశారు.

## మొక్కలు నాటిన ఎంపీపీ

<u>కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :</u>



కాల్వశ్రీ రాంపూర్ మండలం లోని మంగపేట గ్రామంలో ఆదివారం స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల సందర్భంగా మంగపేట ఊరిలో ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు మనుషలకు నీడనివ్వడమే కాకుండా వాతావరణ కాలుష్యం లేకుండా చేస్తాయని ప్రాణవాయువు ఇస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక సర్పంచ్ బుర్ర మంగ సదానందం, ఎంపీడీవో రామ్మోహన్ ఆచారి ఏపీఓ మంజుల ఉప సర్పంచ్ కానుగంటి శేఖర్ వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## సిఎం సభాస్థలిని పరిశీలించిన మంత్రులు కొప్పుల, గంగుల

<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.</u>



ఈ నెల 29న జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన జిల్లా కలెక్టర్ ఆఫీస్‌ను సిఎం కెసిఆర్ ప్రారంభించనున్న సందర్భంగా తలపెట్టిన భారీ బహిరంగ సభకు సంబంధించిన స్థలాన్ని మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ ఆదివారం సందర్శించారు. వారి వెంట స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ తదితరులున్నారు.

## మేరు సంఘ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

<u>కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:</u>



కుల సంఘలను అభివృద్ధి చేయాడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మేరు సంఘ నూతన భవనాన్ని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ డీఎంఎఫ్‌టి నిధుల నుండి 2లక్షల 70 వేలు చెక్కును గతంలో అందజేశారు. మౌళిక వసతుల కోసం సీడీపి నిధుల నుండి 5లక్షల రూపాయాల నిధులు ఇస్తానని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,మేరు సంఘ అధ్యక్షుడు గట్ల అనంతస్వామి, ఎంపీటీసీలు చింతకుంట వనితసంజీవరెడ్డి,బోడ గంగాధర్,పీఏసీఎస్ చెర్మెన్లు సాయిరెడ్డి, భూమయ్య,అదిరెడ్డి,అయాగ్రామాల సర్పంచులు, ఎంపీసీటీలు, నాయకులు,సంఘ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో హరితహారం

<u>చందుర్తి, ప్రభాతవార్త :</u>

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమాల నేపథ్యంలో చందుర్తి మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మొక్కలు నాటారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో 30 మొక్కలను నాటి పిల్లల తల్లిదండ్రులకు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా శిశు సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతన్న ఆదరణ

**- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హావా**

**- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>



జాతీయ పార్టీ కాంగ్రెస్‌కు ప్రజల్లో రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీదే హవా కొనసాగుతుందని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. ఈమేరకు చొప్ప దండి పట్టణంలో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఆద్వర్యంలో చెపట్టిన పాదయాత్రలో ప్రభుత్వం అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విషయాలు తెలిసాయని అన్నారు. క్షేత్రస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం చెపట్టి బలంగా నిలిచిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో రాజకీయ మార్పులు జరిగి కాంగ్రెస్ పార్టీ బలపడి అధికారంలోకి వస్తుందని అనా న్నరు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ప్రజా వ్యతిరేఖ విదానాలను అవలంబిస్తున్నారని ఆరోపించారు. పెట్రోల్ డిజిల్ ధరలు, గ్యాస్ దరలు నిత్యవసర సరుకులను పెంచి సామాన్యుని మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.

## మెట్‌పల్లిలో కాంగ్రెస్ ధర్నా

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



ఈనెల 20న పట్టణంలోని బస్‌డిపో సమీపంలో మద్యం మత్తులో ఆజాగ్రత్తగా లారీ నడుపుకుంటూ స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహ గద్దెను ధ్వంసం చేయగా అట్టి విషయాన్ని మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఇట్టి సంఘటనను ఖండిస్తూ బస్‌డిపో కూడలి వద్ద మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో స్థానిక ఎమ్మెల్యే రాజీవ్ గాంధీ విగ్రహం ప్రతిష్టిస్తాం అని చెప్పి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటి కైనా రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని త్వరగా ప్రతిష్టించాలని లేని యెడల భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రోల్ల హన్మండ్లు యాదవ్, యామ రాజయ్య, కట్కం గంగారెడ్డి, మహ్మద్ రైస్, పొట్ట రాజేశ్వర్, మారుతి, హరీష్, ఖాజా అజీమ్, ప్రణయ్, బర్ల వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించాలి

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



గత సం.ంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని లారీ డి కొనగా.. ఈనెల 20న పట్టణంలోని బస్‌డిపో సమీపంలో మద్యం మత్తులో ఆజాగ్రత్తగా లారీ నడుపుకుంటూ స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహ గద్దెను ధ్వంసం చేయగా మున్సిపల్ ఆధికారులు అట్టి గద్దెను మొత్తం తొలగించారాని టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికి రాజీవ్‌గాంధీ విగ్రహ పునప్రతిష్టాపనకు చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్ పట్టణ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని త్వరగా ప్రతిష్టించేందుకు స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.</u>

జిల్లాలో సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించే స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని, ప్రజలు దీనిని గమనించి సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# బహుజనులందరం ఏకమవుదాం

## -మచ్చ దేవేందర్



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
బహుజనులందరం ఏకమవుదాం, బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకుందాం అని బహుజన ధూంధాం రిథమ్ ఆఫ్ ది బహుజన కల్చర్ వ్యవస్థాపకులు మచ్చ దేవేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో బహుజన రాజ్యాధికారం కోసం జరిగే బహుజన ధూమ్‌ధామ్ కరపత్రాలను దేవేందర్ ముఖ్య అతిధిగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ..... తెలంగాణ ఉద్యమంలో నీళ్ళు, నిధులు, నియామకాలు ఆత్మ గౌరవం స్వయం పాలన అనే ఐదు అంశాలతో ఉద్యమం చేసి ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిందని, కానీ కృష్ణ, గోదావరి నదుల మీద తెలంగాణకు ఎలాంటి హక్కులు లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, తెలంగాణ పాలకులు అభివృద్ధి పనుల పేరిట లక్షల కోట్ల రూపాయలను కూడా పెట్టుకుంటున్నారని, తెలంగాణ ప్రజలు మాత్రం పేదరికంలో మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియామకాల కోసం విద్యార్థులు, నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటే నోటిఫికేషన్ ఇవ్వని పాలకులు తెలంగాణలో నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలోని బహుజనులను అగ్ర కులాలు పాలిస్తూ ఆత్మగౌరవం అనే మాటకు అర్థం లేకుండా చేస్తున్నారని, స్వయం పాలన అంటే బహుజనులను పాలించుకోవడం, సంక్షేమ పథకాల పేరిట బహుజనులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు, సామాజిక తెలంగాణ సాధించడానికి బహుజన రాజ్యాధికారం కావాలని బహుజన మహానీయుల త్యాగపూరితమైన చరిత్రను బహుజన ధూంధాం ద్వారా తెలంగాణ ప్రజలకు వివరించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలకు అతీతంగా ఈనెల 28న కరీంనగర్ పట్టణంలోని రెవెన్యూ గార్డెన్‌లో బహుజన ధూంధాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ బహుజన ధూంధాం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రజా యుద్ధనౌక గద్దర్, విమలక్కతో పాటు బహుజన మేధావులు, విద్యావేత్తలు ముఖ్య అతిధులుగా హాజరవుతారని, జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజనులు, విద్యావేత్తలు, విద్యా వంతులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై బహుజన ధూంధాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బహుజన ధూంధాం కో ఆర్డినేటర్ మార్వాడి సుదర్శన్, విద్యార్థి సంఘం జిల్లా కో ఆర్డినేటర్ జెరిపోతుల మహేందర్, భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ సెక్రటరీ వాసాల శ్రీనివాస్, బహుజన నాయకులు దేవునూరి భాస్కర్, ఎదురుగట్ల సంపత్, మల్లయ్య, ఎదురుగట్ల వర్షిత్, నార్తన్, ఎలకపల్లి ప్రశాంత్, బూర్ల ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

# కోరుట్లలో వన మహోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త**



స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కావేరి గార్డెన్ ప్రాంతంలోని సంగెం రోడ్ వద్ద ఎమెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల చైర్మెన్ అన్నం లావణ్యలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా రోజుకో కార్యక్రమం నిర్వహించ తలపెట్టామన్నారు. హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది సంగెం రోడుకు ఇరువైపుల మొక్కలు నాటారు. ఈ కార్య క్రమంలో వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, ఏసీపీ విబి.శ్రీనివాస్, డిప్యూటీ డీఈఈ అభినయ్, ఏఈ లక్ష్మీ, మేనేజర్ శ్రీనివాస్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు, మెప్మా సిబ్బంది, ఆర్‌పీలు పాల్గొన్నారు.

# మహబూబ్ అలీ, ఫరీద్‌పాషా సంస్మరణ సభ

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని సి.ప్రభాకర్ బీడీ సంఘ కార్మిక భవనంలో బీడీ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహబూబ్ అలీ, ఎండి.ఫరీద్‌పాషా సంస్మరణ సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎండి.మౌళానా, చింత భూమేశ్వర్‌లు మాట్లాడుతూ అమరులైన వీరిద్దరు బీడీ కార్మికుల కోసం నిరంతంర వారి హక్కుల కోసం పీఎఫ్, గ్రాట్యూటీ యాజమాన్య ంతో మాట్లాడి కార్మికులకు సేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీడీ సంఘాల నాయకులు ముక్రం, సుతారి రాములు, అలీ, చౌదరి, రఫీ, భీమన్న, అశోక్, చాంద్‌పాషా, తుక్కారాం, గంగాధర్, ముస్తాఫా, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం రామారావుపల్లె గ్రామ సర్పంచి కమలాకర్‌రావు కూతురు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఆదివారం వేములవాడ శాసన సభ్యులు రమేష్‌బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, వేములవాడ కౌన్సిలర్ శ్రీనివాసరావు, నాయకులు దప్పుల అశోక్, బైరగోని రమేష్, కొమ్ము రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 23న విద్యాసంస్థల బంద్‌కు జయప్రదం చేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త**



ఇంద్ర మెగ్వాల్ దారుణహత్యకు నిరసనగా ఈ నెల 23న జరిగే విద్యాసంస్థల బందులో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మార్పీస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు కాశవత్తుల లక్ష్మీరాజం అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ప్రజా సంఘాల నయకులు పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలోని సరస్వతీ శిశుమందిర పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న 9సంవత్సరాల దళిత బాలుడు ఇంద్రకుమార్ మెగ్వాల్ అందరూ త్రాగే మంచి నీళ్ల కుండలోని నీళ్లను త్రాగాడన్న నెపంతో ఆ పాఠశాలలోని టీచర్ ఆ బాలుడుని అమానుషంగా, అత్యంత కిరాతకంగా కొట్టి హింసించడం చేత నీళ్లను తాగే స్వేచ్ఛ కూడా దళితులకు లేదంటే మన దేశంలో కుల వ్యవస్థ, అంటరానితనం దళిత ప్రజలు వెంటాడుతూనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, ముజిబుర్ రహమన్, గంగనర్సయ్య, హన్మంతు, బుచ్చయ్య, ఆదర్శ్, విష్ణు, రాము, శేఖర్, అంజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

**మేడిపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని బీమారం గ్రామాన్ని మండల చేయా ్యలని 40 సంవత్సరాలుగా సుధీర్ఘ పోరాటాన్ని కొనసాగించిన భీమారం, చుట్టుపక్కల గ్రామాల ప్రజల కళలను సాకారం చేసి ప్రజా అభిప్రాయాన్ని గౌరవించి భీమారం గ్రామాన్ని నూతన మండల ప్రకటించి మండల ఏర్పాడ్డక మొదటి సారి బీమారంకు ఎమె ్మల్యే చెన్నమనేని రమేష్‌బాబు రాగా ఘన స్వాగతం పలికారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజాలందరం కలిసి ఘనంగా సన్మానించారు.

# జగిత్యాల నియోజకవర్గ తెరాసా పార్టీ ప్రముఖ నేత రాజీనామా


రాజీనామా పత్రం

**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :**
జగిత్యాల నియోజకవర్గ తెరాసా పార్టీ ప్రముఖ నేత డా.ఎడమల శైలేంధర్ రెడ్డి రాజీనామా చేశారు.గత 4 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా,నాయకుడిగా ఏ పని అప్పగించిన రాజీ పడకుండా కష్టాలు, కన్నీల్లు దిగమింగుకుంటూ,పార్టీ ప్రతిష్ట కోసం పనిచేశానని,కార్యకర్తలను కాపాడు కుంటూ పార్టీలో కొనసాగానని,కొన్ని అనివార్య కారణాల వల్ల టిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని రాజీనామ పత్రంలో తెలియజేశారు.

# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

## -ఎంపిడివో రవీందర్

**చందుర్తి, ప్రభాతవార్త :**
మొక్కల సంరక్షన ప్రతిఒక్కరి బాధ్యతని చందుర్తి ఎంపిడివో రవీందర్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ముందు రహదారిలో ఆదివారం మొక్కలు నాటారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మొక్కలు నాటినట్లు ఎంపిడివో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సత్యంగౌడ్, సిరికొండ శ్రీనివాస్, మోసిన్, ఉపాధిహామీ ఏపీవో రాజయ్య, ఉపాధిహామీ సిబబ ంది, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీటి.జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :**
జగిత్యాల రూరల్ మండల తాటిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఐలవేని గంగాధర్,తాటిపల్లి సర్పంచ్ నాడెం రత్నమాల శంకర్,ఎంపిటిసి శ్రీనివాస్,రాజేంధర్,వెంకటేష్,రాజేష్,నవీన్ ముదిరాజ్ సంఘ పెద్దలు,వివిధ గ్రామాలనుండి వచ్చిన సర్పంచులు,ఎంపిటిసిలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# మహబూబ్ అలీ, ఫరీద్‌పాషా సంస్మరణ సభ

**కోరుట్ల, ప్రభాతవార్త**
పట్టణంలోని సి.ప్రభాకర్ బీడీ సంఘ కార్మిక భవనంలో బీడీ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహబూబ్ అలీ, ఎండి.ఫరీద్‌పాషా సంస్మరణ సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎండి.మౌళానా, చింత భూమేశ్వర్‌లు మాట్లాడుతూ అమరులైన వీరిద్దరు బీడీ కార్మికుల కోసం నిరంతంర వారి హక్కుల కోసం పీఎఫ్, గ్రాట్యూటీ యాజమాన్య ంతో మాట్లాడి కార్మికులకు సేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీడీ సంఘాల నాయకులు ముక్రం, సుతారి రాములు, అలీ, చౌదరి, రఫీ, భీమన్న, అశోక్, చాంద్‌పాషా, తుక్కారాం, గంగాధర్, ముస్తాఫా, బీడీ కార్మికులు పాల్గొన్నారు.


# ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఒకరి మృతి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఒకరి నిండు ప్రాణం బలైంది. వివరాలు ఇలా ఉన్నాయి. కాల్వశ్రీ రాంపూర్ మండలంలోని పెద్దరాత్‌పల్లి గ్రామానికి చెందిన నేదురు వేణు ఇసుక నింపడానికి కూలి పనికి వెళ్ళాడు. పెద్దరాత్‌పల్లి గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్ ట్రాక్టర్ టీఎస్22ఇ7942 నంబర్ గల ట్రాక్టర్ పై వెళ్లగా ఇసుక మైదా బండలో ఖాళీ చేసి వస్తుండగా డ్రైవర్ నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడపడంతో మడకరుపై ఉన్న వెణు క్రింద పడగా ట్రాక్టర్ టైరు పొట్టపై నుంచి వెళ్ళింది. తీవ్రరక్త స్రావంతో అక్కడికక్కడే మరణించాడు. మృతుని తల్లి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజవర్ధన్ తెలిపారు.



## మంథని గోదావరిలో మహిళకు తప్పిన ముప్పు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణ శివారలోని గోదావరినదిలో ఆదివారం ఒక మహిళకు పెను ప్రమాదం తప్పింది. గోదావరినదిలో స్నానం ఆచరించటానికి వచ్చిన మహిలకు నీటలోకి దిగిన వెంటనే శివసత్తులు(దేవుడు)పూనకం రావటంతో గోదావరి ప్రవాహంలో పడిపోయింది. వెంటనే అక్కడ ఉన్న స్థానికులు కేకలు వేయటంతో ఈత వచ్చిన వ్యక్తి గోదావరిలో దూకి ప్రవాహంలో కొట్టుకపోతున్న మహిళను కాపాడాడు. కాగా గోదావరినీటిలో మునిగిపోతున్న మహిళను కాపాడిన వ్యక్తిని పలువురు అభినందించారు.

## అప్పుల బాధతో ఓ కుటుంబం ఆత్యహత్యయత్నం పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని సంతోష్‌నగర్‌కు చెందిన కృష్ణమూర్తి కుటుంబం నలుగురు అప్పుల బాధ తాళలేక ఆదివారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు.స్థానికులు గమనించి అపస్మారక స్థితికి చేరుకున్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

## మునుగోడుకు తరలిన బీజేపీ నాయకులు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



ఉమ్మడి నల్లగొండ జిల్ల బహిరంగ సభకు ఆదివారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులు తరలివెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాలనుండి సుమారు 60మంది కార్యకర్తలు సభకు వెల్లారని అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరచారి తెలిపారు. ఉపాధ్యక్షుడు ఒడ్నాల రవీందర్, తమ్మనవేణి రాజుయాదవ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బోనాల మోహన్, బీజేవైఎం అధ్యక్షుడు గడ్డం అరుణ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, రేగుల శ్రీనివాస్, మాడిశెట్టి వెంకటేష్, కీసర సంపత్, మాడిశెట్టి సత్యనారాయణ, దుర్సెట్టి అజయ్ తదితరులు మునుగోడుకు వెల్లినవారిలో ఉన్నారు.

## ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో ఆదివారం రాఘవేంద్ర ఆసుపత్రిలో క్రిటికల్ మెటర్నిటీ, మల్టీస్పెషాలిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ మేడి అంజయ్య ప్రారంభించారు. ఎంపీటీసీ పుప్పాల కనకయ్యలతో పాటుగా మానకొండూర్ బీజేపీ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు పాల్గొన్నారు. డాక్టర్స్ శరత్‌కుమార్‌రెడ్డి, జి.శృతి, ఆసుపత్రి స్టాఫ్ వెంకటేశ్వరరావు, సంపత్, వంశీ, శ్రీకాంత్, అంజన, సౌజన్య, గ్రామప్రజలు బీపీ, షుగర్, ఈసీజీ, జనరల్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నార్ల అశోక్, అక్కపెల్లి కవితకొమురయ్య, పార్నంది సంపత్, గుర్రం సునందజగదీష్, తూముల శ్రీనివాస్, నాయి, గడ్డం స్వరూపశ్రీనివాస్‌రెడ్డి, కో-ఆప్షన్ మున్ననూర్ గోవిందరావు, గ్రామనాయకులు పొట్ట శ్రీనివాస్‌యాదవ్, కామెర రవి, రావుల శ్రీనివాస్‌గౌడ్, కొయ్యడ అశోదసురేష్, శేఖర్, సుధ, గోని శ్రావణ్‌కుమార్‌గౌడ్, జంగా శ్రీనివాస్, దుర్గం మధునయ్య, బూడిద రజిత, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆత్మహత్యల ఫ్యాక్టరీగా మారిన నారాయణ విద్యాసంస్థలు

### -బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



విద్యార్థుల ఆత్మహత్యల ఫ్యాక్టరీగా నారాయణ విద్యాసంస్థలు మారాయని బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యాసంస్థల ఫీజు దోపిడి వల్ల హైదరాబాద్ రామంతపూర్‌లోని నారాయణ జూనియర్ కళాశాల ఘటన దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నారాయణ విద్యాసంస్థలను తక్షణమే రద్దు చేయాలని ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేసి కళాశాల యాజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఆరెస్ట్ చేయాలని కార్పొరేట్ సంస్థలను రాష్ట్రంలో నిషేధించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని ఆరికట్టలని డిమాండ్ చేశారు. విద్యార్థికి టిసి ఇవ్వకుండా మానసికంగా హింసిస్తే విద్యార్థి పెట్రోల్ పోసుకుని చనిపోవడానికి యత్నించారాని అట్టి విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. నారాయణ విద్యాసంస్థల ప్రజల దోపిడి ధ్యేయంగా పనిచేస్తున్నాయని కోర్సులకు రకరకాల పేర్లు పెడూతూ అమాయకమైన విద్యార్థులను ఆకర్షించి ఒక్క ఆడ్మిషన్‌కు లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారాని ఆగ్రహం వ్యకనతం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలను రద్దు చేస్తానని ప్రగల్భాలుపలికిన సిఎం కెసిఆర్ గతంలో కంటే ఎక్కువ కాలేజీలకు, స్కూళ్ళకు అనుమతులు ఇవ్వడం వారు చేస్తున్న ఫీజు దోపిడికి చట్టబద్ధత కల్పించడమేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంబంధితాధికారుల నిర్లక్ష్యం వల్ల, ఆలసత్వం వల్ల వేలాది మంది విద్యార్థులు ప్రాణాలు కొల్పొయారాని తెలిపారు. రాష్ట్రంలో నారాయణ విద్యాసంస్థలను నిషేధించాలని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సమావేశంలో బిజెవైం నాయకులు సుంకెట విజయ్, బొడ్ల నరేష్, ఆర్మూర్ రంజిత్, కుడుకుల రఘు, మిట్టపల్లి శివప్రసాద్, పసునూరి ఆనంద్, జెట్టి రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామ శివారులో 75వ భారత స్వతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో గాంధీజి కలలు గన్న గ్రామ స్వరాజ్యం సహకారమైందని అన్నారు.స్వతంత్ర్య సమరయోదుల గొప్పతనాన్ని అందరికి తెలిసేలా 75వ భారత స్వతంత్ర్య దినోత్సవ వేడుకలుజరిగాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ,సర్పంచ్ ఎల్లా గంగనర్సు రాజన్న,డిఆర్‌డిఎ వినోద్,ఎసి కార్పోరేషన్ పిడి లక్ష్మీనారాయణ,డిపిఓ నరేష్,ఎంపిడిఓ రాజేశ్వరి,ఎఫ్ఆర్ఓ ప్రణీత కౌర్,ఎమ్‌పిఓ రవిబాబు,ఐకెపి ఎపియం గంగాధర్,గ్రామ వార్డ్ మెంబర్స్,టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, జెడ్పిఎచ్ఎస్ ఉపాద్యాయులు, విద్యార్థులు, నాయకులు,ప్రజాప్రతినిధులు, అధికారులు,పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షా సమక్షమంలో బిజెపిలో చేరిన ప్రముఖ వైద్యులు శైలేంధర్ రెడ్డి


జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :



కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షా సమక్షమంలో ప్రముఖ వైద్యులు ఎడమల శైలేంధర్ రెడ్డి మునుగోడులో ఆదివారం బిజెపిలో చేరారు.సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన ఎడమల శైలేంధర్ రెడ్డి జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తాలో ఎవిపిఆర్ హాస్పిటల్ ఏర్పాటు చేసి గత 20 సంవత్సరాలుగా వైద్యవృత్తిని నిర్వహిస్తున్నారు.నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్,చేరికల కమిటీ రాష్ట్ర అద్యక్షులు ఈటెల రాజేంధర్ ఆద్వర్యంలో బిజెపి పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు శైలేంధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు,ప్రధాన మంత్రి మోడీ అవినీతి అంతం చేయడమే లక్ష్యంగా పనిచేయడం సామాన్య ప్రజల అభివృద్ధి ద్యేయంగా బిజెపి పని చేస్తుందని,అందులో భాగంగానే బిజెపి పార్టీలో చేరి ప్రజాసేవా చేయడంతో పాటు పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## వివాహ మహోత్సవాలలో హాజరైన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :



చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ కుమార్తె జాహ్నవి సందీప్‌ల వివాహ మహోత్సవం ఆదివారం కరీంనగర్ వి కన్వెన్షన్‌లో జరుగగా హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆశీర్వదించారు.అనంతరం రామగుండం ఎమ్మెల్యే కొరుకంటి చందర్ కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా సర్పంచ్ ఆద్వర్యంలో పులి వేషాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా సర్పంచ్ ఆద్వర్యంలో పులి వేషాలు వేసి గ్రామంలో సందడి చేశారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో అనాదిగా వస్తున్న పెద్దపులి వేషాలు కోల రాములు గౌడ్,తంగెళ్ల సత్తయ్య లు నృత్యం చేస్తూ ఆటలు ఆడి ప్రజలను ఆనందపరిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల శ్యామ్,ఎంపిటిసి కుచాడి మంజూల రవీంధర్ రావు,ఉప సర్పంచ్ గంద్ర సత్యం రావు,గ్రామ పెద్దలు.ప్రజలు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన కవ్వంపల్లి దంపతులు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



మండల యువజన కాంగ్రేస్ ఉపాధ్యక్షుడు కర్ర మణికంఠ వివాహ రిసెప్షన్ వేడుకలు ఆదివారం ఓప్రైవేటన పంక్షన్ హాల్లో జరుగగా కరీంనగర్ జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ దంపతులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆశిక్‌పాషా, అనిల్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

## గ్రామాల్లో సాంఘిక జాతీయ గీతాలాపన

*మల్యాల, ప్రభాత వార్త:*

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మల్యాల మండలంలో ఆదివారం



అన్ని గ్రామాలలో సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంతో పాటు గ్రామపంచాయితీల వద్ద పాల్గొన్నారు. కాగా ఓబులాపూర్ గ్రామంలో సామూహిక హరితహారం కార్యక్రమంలో భాగంగా పలుచోట్ల గ్రామ సర్పంచ్ పొన్నం సుగుణ ఆధ్వర్యంలో పలుచోట్ల పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం మల్లేశం గౌడ్, పంచాయితీ కార్యదర్శి అజేందర్, ఉపాధీ హామీ సిబ్బంది రాజు, వార్డు సభ్యులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**-- పిఎసిసిఎస్ సిఈఓ వేణు మాధవ్**

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

మండలంలోని తాడికల్ గ్రామంలో ఆపరేటివ్ సొసైటి సీఈఓ వేణు



మాధవ్ ఆధ్వర్యంలో ఆదివారం సంఘ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ..... మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. మొక్కలు నాటడం వలన పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సీఈవో వీరస్వామి, సిబ్బంది సతీష్, మహేందర్, రైతులు, నామ్ ప్రభాకర్, పొన్నం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రంతో పాటు కొలనూర్, కనగర్తి మొదలగు గ్రామాల్లో గొట్టేముక్కల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా పలు గ్రామాల్లో నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా కొలనూర్ ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ.... యువ నాయకుడు గొట్టేముక్కల సురేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళు ఉండాలని దేవాలయాల్లో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొలనూర్ ఎంపిటిసి కరెంగుల శ్రీనివాస్, గోపరపల్లి మాజీ ఎంపిటిసి మటూరి రవి, రజనీకర్ రెడ్డి, రాచర్ల నవీన్ కుమార్, మణికంఠ, సందీప్, జిఎస్ఆర్ యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఇందుర్తిలో హరితహార కార్యక్రమం

**-- మొక్కలు నాటిన సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్**

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో హరితహరంలో భాగంగా



సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్ వాటర్ ట్యాంక్ వద్ద ఆదివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రతి ఇంటింటికి మొక్కలు నాటాలని, మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత మనందరి పైన ఉందని, మొక్కలు నాటడం వలన కాలుష్య నివారణ తొలగిపోతుందని మనందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొద్దిరెడ్డి రాజిరెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ లీల అంగాన్‌వాడీ, టీచర్ రమాదేవి, సిఏ రమ, మేట్ రాసాల అశోక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రంతో పాటు కొలనూర్, కనగర్తి మొదలగు గ్రామాల్లో గొట్టేముక్కల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా ఆదివారం




నిర్వహించారు. ఇందులో భాగంగా పలు గ్రామాల్లో నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా కొలనూర్ ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ.... యువ నాయకుడు గొట్టేముక్కల సురేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళు ఉండాలని దేవాలయాల్లో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొలనూర్ ఎంపిటిసి కరెంగుల శ్రీనివాస్, గోపరపల్లి మాజీ ఎంపిటిసి మటూరి రవి, రజనీకర్ రెడ్డి, రాచర్ల నవీన్ కుమార్, మణికంఠ, సందీప్, జిఎస్ఆర్ యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దాసరి

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామానికి చెందిన రైతుబంధు గ్రామ అధ్యక్షులు ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి కూతరి వివాహ వేడుకలు కరీంనగర్ పట్టణంలోని వరలక్ష్మి గార్డెన్‌లో జరిగే వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు, కాల్వ శ్రీరాంపూర్ జడ్‌పిటిసి వంగల తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ మహేందర్, సింగిల్‌విండో విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఆళ్ళ రాజిరెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## మొక్కలు పర్యావరణానికి ఎంతో దోహదపడతాయి

**-- ఎంపిపి**

*వీణవంక, ప్రభాత వార్త:*

మొక్కలు పర్యావరణానికి ఎంతో దోహదపడతాయి ఎంపిపి ముసిపట్ల



రేణుక తిరుపతి రెడ్డి, ఏఎమ్‌సి చైర్మన్ బాలకిషన్ రావులు అన్నారు. 75వ స్వాతంత్ర్య దిన వజ్రోత్సవ వేడుకలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం చల్లూరు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామంలో సామూహికంగా ఎంపిపి, మార్కెట్ చైర్మన్, ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్, సర్పంచ్ జ్యోతి రమేష్, ఎంపిటిసి సవిత మల్లయ్యతో పాటు గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటారు.

## టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గెల్లు జన్మదిన వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంలో టిఆర్ఎస్వీ నాయకుడు మ్యాడగోని భరత్



ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిఆర్ఎస్వీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్, శ్రావణ్, శ్రీను, సందీప్‌తో పాటు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం ఎలాబాక గ్రామానికి చెందిన వీణవంక మాజీ విండో చైర్మన్, ప్రస్తుత వీణవంక జడ్‌పిటిసి మాడ వనమాల భర్త సాధవ రెడ్డి తండ్రి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న హుజురాబాద్ డివిజన్ ముస్లీం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు షఫీ యొద్దీన్ ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మోలుగూరి శ్రీనివాస్, సర్పంచ్ కాంతా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నారాయణ రెడ్డి, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటి పీఠం ఎవరికి దక్కునో..?

### - ఆశావాహుల్లో ఆ నలుగురు




**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలం మార్కెట్ కమిటి పదవి ఎవరిని వరించెనో అని మండలంలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. నామినేట్ పదవి తమనే వరిస్తుందనే ఆశావాహుల్లో సీనియర్ నాయకులు పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం ఉన్న పాలకవర్గం పదవికాలం ఈనెల 4న ముగిసింది. కాగా ఈ సారి చైర్మెన్ పదవి జనరల్ కేటగిరి ఉండడంతో మండలంలోని పలువురు నాయకులు చైర్మెన్ పదవి కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. చైర్మెన్ పదవి కోసం ఆశావాహుల్లో నలుగురు సీనియర్ నాయకులు యామాపూర్ గ్రామానికి చెందిన ఎలాల దశరథ్‌రెడ్డి, కోమటికొండాపూర్ గ్రామానికి చెందిన బొరిగం రాజు, వర్షకొండ గ్రామానికి చెందిన మామిడి సురేష్‌రెడ్డి, అమ్మక్కపేటకు చెందిన అల్లూరి రఘుపతిరెడ్డి, ఎవరికి వారు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. ఇందులో రఘుపతిరెడ్డి సింగిల్ విండో అధ్యక్షుడిగా చేయగా దశరథ్‌రెడ్డి సర్పంచ్‌గా పనిచేసి, తాజా మాజీ మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్‌గా, అలాగే ప్రస్తుత పార్టీ మండలాధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. దీంతో ఇప్పటికే జోడు పదవులు ఇచ్చారాని, మల్లి జోడు పదవులు ఎలా ఇస్తారంట అంటూ కొందరూ అసమ్మతి వ్యక్తం చేసన్తున్నట్లు మండలంలో చర్చించుకుంటున్నారు. మిగిలిన ఇద్దరు పార్టీలో సీనియర్ నాయకునిగా ఉన్న ఇంతవరకు సరైన పదవి దక్కలేదు. ఇందులో రాజు, సురేష్‌రెడ్డి, వీరిలో సురేష్‌రెడ్డి ఎమ్మెల్యేకు సన్నిహితుడు అనే ప్రచారం ఉంది. అయినా తనకు ఉన్న పలుకుబడితో చైర్మెన్ పదవికోసం ప్రయత్నాలు చేస్తుండగా, సురేష్‌రెడ్డి స్థానికంగా ఉండడని మెట్‌పల్లిలో ఉంటూ అందుబాటులో ఉండడని వాదనలు వినిపిస్తున్నాయి. రాజు మాత్రం చైర్మెన్ పదవి తనదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ఇందుకు కారణం రాజుగతంలో మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ పదవి చేసిన అనుభవం ఉంది. అలాగే రాజుకు ఇవ్వడం ద్వారా సీనియర్ నాయకులకు గుర్తింపు ఇవ్వడంతో పాటు చేయూత ఇచ్చినట్లుగా ఉంటుందని, ఆపార్టీ రాజకీయ మేధావి వర్గం అభిప్రాయంగా తెలుస్తుంది. కాగా ఇదంతా పార్టీలోని కొందరు నాయకులు చెప్పుకోగా, రిజర్వేషన్ కలిసి వచ్చినప్పుడు చైర్మెన్ పదవి ఇస్తానని రాజుకు గతంలో పెద్దాయన మాట కూడా ఇచ్చినట్లు చర్చించుకుంటున్నారు. దీంతో చైర్మెన్ పదవి తనకే వస్తుందనే ధీమాతో రాజు ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా పెద్దాయన ఇచ్చిన మాట నిలుపుకుంటారో లేక ఏం జరుగుతుందో అనేది వేచి చూడాలి.

# విద్యార్థి రచించిన ది12 పెరల్స్ లఘు కథా పుస్తకావిష్కరణ



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అద్వైత పాఠశాలలో ఆదివారం సైని స్నితిక్ పటేల్ అనే విద్యార్థి రచించిన ది 12 పెరల్స్ లఘు కథా సంపుటిని జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యాం ప్రసాద్‌లాల్ ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా శ్యాం ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ సైని స్నితిక్ పటేల్ 11 సంవత్సరాల వయస్సులో పన్నెండు ముత్యాల వంటి కథలు ఆంగ్లంలో వ్రాయడం గొప్ప విషయమన్నారు. ఉప్పుపై వ్రాసిన కథ, ఇతర సామాజిక విలువలతో రాసిన కథలు చదివేవారిని ఆలోచింపజేస్తున్నాయన్నారు. ప్రత్యేక అతిధిగా వచ్చిన ప్రముఖ గీత రచయిత వెనిగళ్ల రాంబాబు మాట్లాడుతూ చిన్న వయస్సులో వజ్రాల లాంటి కథలు రాసిన స్నితిక్‌ను చిరంజీవిగా బ్రతకాలి అని దీవించారు. ప్రముఖ నవలా రచయిత పెద్దింటి అశోక్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు చిన్నవయస్సు నుంచే సామాజిక విషయాలన్నీ తెలపాలన్నారు. ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ, కన్నం రమేశ్, తిరునగరి శ్రీనివాస్, విధ్యాసంస్థల అధినేత సొగాని కొమురయ్య, కవయిత్రి పత్తెం వసంత, మండల రిటైర్డ్ విధ్యాధికారి అమిరిశెట్టి కిషన్, కవులు మేడి చంద్రయ్య, ఉడుత సంపత్, గుండు రమణయ్య, గాజోజు నాగభూషణం, గంగుల శ్రీకర్, స్నితిక్ తల్లిదండ్రులు విద్యా నరేందర్‌లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కోరుకంటి వారి వివాహం





### - హాజరైన పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, కార్మిక నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కుమారుడు కోరుకంటి మణిదీప్ స్నేహితల వివాహం గోదావరిఖని ప్రాంతంలోని సింగరేణి స్టేడియం గ్రౌండ్‌లో అంగరంగ వైభవంగా వివాహం జరిగింది. ఈ వివాహ మహోత్సవంలో రాష్ట్ర మంత్రులు కొప్పుల ఈశ్వర్, టి.హరీష్ రావు, గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యేలు జోగు రామన్న, దాసరి మనోహర్ రెడ్డి, నోముల భగత్, సంజయ్ కుమార్, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, ఎమ్మెల్సీలు రమణ, భాను ప్రసాద్ రావు, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రాంమోహన్, సింగరేణి సంస్థ గుర్తింపు సంఘం టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, గుమ్మడి కుమారస్వామి, ఎఐటియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గుమ్మడి కుమారస్వామి, ఎఐటియుసి ప్రధాన కార్యదరి ్శ వి.సీతారామయ్య, హెచ్ఎంఎస్ అధ్యక్షులు రియాజ్ అహ్మద్, బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, భాజాపా నాయకులు మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, సీనియర్ నాయకులు కౌశిక హరి, నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# 26న యోగాసన స్పోర్ట్స్ చాంపియన్‌షిప్

**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:** జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ , ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు పొందిన కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ఆద్వర్యంలో ఈ నెల 26న కరీంనగర్ కొత్త జిల్లా స్థాయి యోగా స్పోర్ట్స్ పోటీలను స్థానిక డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సర్దార్ రవీందర్‌సింగ్, నాగిరెడ్డి సిద్దారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను సబ్ జూనియర్ విభాగంలో ఎనిమిది నుంచి పది, 10 నుంచి 12, 12 నుంచి 14 జూనియర్స్ విభాగంలో 14-16, 16-18 బాలబాలికలకు సీనియర్స్ విభాగంలో 18-21, 21-25, 25- 30, 30-35; 35-45, 45 పైబడిన స్త్రీ పురుషులకు , ప్రొఫెషనల్ విభాగంలో అదే మాదిరిగా ఆర్టిస్టిక్, రిథమిక్ విభాగంలో కూడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో ఎంపికైన వారిని వచ్చే నెల 9 నుంచి 11 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అత్యున్నత ప్రతిభ కనబరిచిన వారు జాతీయస్థాయిలో పాల్గొనవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 26న ఉదయం తొమ్మిది గంటలకు స్టేడియంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

# మొక్కలు నాటడమే కాదు,వాటి సంరక్షణ ముఖ్యం

### - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా దరూర్ క్యాంప్ పార్క్‌లో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో శతాబ్దాల పోరాటం తర్వాత మనం స్వాతంత్ర్యం తెచ్చుకున్నాం అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు మాస్ ప్లాంటేషన్ దరూర్ క్యాంప్ పార్క్‌లో చేయడం ఆనందంగా ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమం చేపట్టి 6 నుండి 10 లక్షల మొక్కలు నర్సరీల్లో పెంచుతున్నామని,గ్రామాల్లో,వార్డుల్లో ట్రాక్టర్ ట్యాంకర్ ఏర్పాటు చేస్తూ మొక్కలకు నీళ్ల అందిస్తూ సంరక్షిస్తున్నామన్నారు.పట్టణంలో 3 కిమీ మేర డివైడర్‌లు ఏర్పాటు చేసి మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దారని,రాష్ట్రంలో 2వ స్థానంలో జగిత్యాల మున్సిపల్ హరితహారంలో నిలిచిందని అన్నారు.ప్రతి ఒక్కరు భాద్యతగా భావించి మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ,కమీషనర్ స్వరూప రాణి, స్థానిక కౌన్సిలర్ శ్రీలత, రామోహన్ రావు, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం



**ఎలిగేడు,ప్రభాతవార్త :** మండలంలోని లోక పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం ధ్వజస్థంభ నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన మమోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మత్రోచ్ఛరణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. లోకపేట వాస్తవ్యుడు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాదరావు మంజుల దంపతులు శ్రీ సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకపేట సర్పంచ్ దేవరనేని ప్రభావతి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కుల్ని చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహర్‌రెడ్డి జూలపల్లి జెడ్పీటీసీ బత్తుల లక్ష్మణ్ ఓదెల జెడ్పిటీసీ గంట రాములు పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మహోత్సవాల్లో భాగంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. దేవరనేని వేణుమాధవరావు దంపతులు శ్రీ సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రసాదరావు,ఎంపీపీ తానిపర్తి స్రవంతి, వార్డు సభ్యులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బృహత్ పల్లె ప్రకృతి పనులను ప్రారంభించిన వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య

**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండలం మానాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బృహత్ పల్లె ప్రకృతి వనం పనులను వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య స్థానిక సర్పంచ్



అల్లూరి మానస కలిసి ప్రారంభించి మొక్కలు నాటారు. ఆదివారం మానాల గ్రామ శివారులోని నీలగిరి చెట్ల వద్ద పది ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న స్థలాలో పనులు ప్రారంభించి ఉపాధిహామీ కూలీలతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ హరిత తెలంగాణనే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అటవీ సంపదను పెంపొందించేందుకు పల్లె ప్రకృతి వనాలు దోహదపడుతాయన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఉసిరి, సీతాఫలం, నేరెడు తదితర మొక్కలను నాటి సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొక్కల చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటుతో పాటు, మేయిన్ గేట్, వాకింగ్ ట్రాక్, ఆట స్థలం ఉండేలా పనులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాబు, నాయకులు గోపాడి రవీందర్‌రెడ్డి, జక్కు మోహన్, కారోబార్ తిరుపతి, ఉపాధిహామీ కూలీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో హరితహారం

**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో



ఆదివారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహంలో మొక్కలు నాటినట్లు సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్రస్వామి తెలిపారు. 75వ భారత స్వతంత్ర వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా హరితహారంలో మొక్కలు నాటినట్లు వార్డెన్ రవీంద్రస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

## వైభవంగా ఉట్ల పండుగ వేడుకలు

**ధర్మపురి, ప్రభాతవార్త :**

ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఇసుక స్థంభం మంటపంలో ఉట్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో దేవాలయం ముందు స్వామివారి ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా ఇసుక స్థంభం సమీపాన ఉన్న మంటపం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం మంటపంలో స్వామివార్లను ఆశీనులను చేసి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందే మంటపం పైన ఉట్లను ఏర్పాటు చేయగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులందరూ ఉట్లను కొట్టి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, సూపరిండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఇరువురు పేద కుటుంబాలకు రూ.10 వేలు సాయం

**ధర్మపురి, ప్రభాతవార్త :**

ధర్మపురి మండలం నక్కలపేట గ్రామానికి చెందిన వేర్వేరు కుటుంబాలకు చెందిన ఇరువురు ఇంటి పెద్దలు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ



సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా అదే గ్రామానికి చెందిన గంజాయిల చంద్రకాంత్ అనే వ్యక్తి ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు నగదు, సామాగ్రిని పంపిణీ చేశారు. నక్కలపేటకు చెందిన అల్లూరి రాజిరెడ్డి అనే వ్యక్తి ఇటీవల మరణించగా మృతుని భార్య లక్ష్మి కూలీపని చేస్తూ కుమారునితో కలిసి గుడిసెలో నివాసం ఉంటుంది. అలాగే నల్ల భూమయ్య అనే వ్యక్తి గతంలో మరణించగా అతని భార్య పుష్పలత కూలీపని చేస్తూ ఇద్దరు పిల్లలను పోషిస్తుంది. వీరి ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న చంద్రకాంత్ తనవంతుగా రూ.10 వేలు సాయం అందించాలని భావించి ఒక్కో కుటుంబానికి కొంత నగదు, కొంత కిరాణ సామాగ్రిని పంపిణీ చేశారు. అతని వెంట గ్రామానికి చెందిన యువకులు ఉన్నారు.

## వయోవృద్ధుల ఆశ్రమంలో మొక్కలు నాటిన ఎంపీపీ పడగల మానస

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండలంలోని



మండేపల్లిలో ఉన్న ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, డిఆర్‌డీవో మదన్మోహన్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు వృద్ధాశ్రమంలో మొక్కలు నాటడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణప శివజ్యోతి, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఎంపీవో వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గణప మదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజు, ఏపీవో నాగరాజు, బుస్స లింగం, కిషన్‌గౌడ్, మోర నిర్మల తదితరులు ఉన్నారు.

## ఎస్ఐ వెంకటేశ్వర్లును సన్మానించిన నాయకులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోగా ప్రజలకు అందిస్తున్న విశిష్ట సేవలకు గాను ఎస్పీ రాహుల్ హెగ్డే చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా ఎస్ఐ వి.వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, శివకేశవ ఆలయ చైర్మన్ ఒరుగంటి తిరుపతి, బీజేపీ సీనియర్ నాయకులు మెరుగు అంజాగౌడ్, వార్డు సభ్యులు పల్లె సత్యంగౌడ్, మాజీ ఎంపీటీసీ బాలసాని శ్రీనివాస్‌గౌడ్, భూంపెల్లి శ్రీకర్, పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపనలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మయండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శివలింగం, నంది, జంటవాగుల విగ్రహ ప్రతిష్టాపన



కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వేద పండితులు మాటూరి హరీశ్వరచారి వైదిక నిర్వహణలో సర్వ దేవతల పూజలు, పూర్ణాహుతి, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఒరుగంటి తిరుపతి, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ, ఐక్య అధ్యక్షులు నర్సాల సద్గుణచారి, ఒరుగంటి బ్రహ్మచారి, మాజోజు లక్ష్మీరాజం, బంట్రోజు విశ్వనాథం, చింతోజు కిషన్, సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని నరసింహులపల్లె గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు



మంద కనకరాజు అధ్యక్షతన అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సహాయనిధి చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస గ్రామశాఖ అధ్యక్షులు మంద కనకరాజు, బాలనర్సు, తెరాస నాయకులు దేవరాజ్ బాల్‌రెడ్డి, ఎల్లయ్య, శ్రీను, మల్లయ్య, రఘుపతి, బాలయ్య, రాకేష్, కనకయ్య, రాములు, తిరుపతి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## గండిలచ్చపేటలో మొక్కలు నాటిన సర్పంచ్

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా సర్పంచ్ నీరటి లక్ష్మి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బల్లెపు స్వామి, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, తెరాస నాయకులు నీరటి బాబు, బల్లెపు ప్రశాంత్, వార్డు సభ్యులు మరికంటి నారాయణ, కత్తెర పుష్పలత, వేణుగోపాల్‌పూర్ సర్పంచ్ కాయితీ బాలయ్య, పంచాయతీ కార్యదర్శి వెన్నెల జంగ శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా గోకులాష్టమి వేడుకలు

జఫర్‌గడ్, ఆగస్టు21, ప్రభాతవార్త:



ప్రతియేటా శ్రావణమాసంలో కృష్ణాష్టమి అనంతరంజరిగే వేడుకలు మండలకేంద్రంలో కన్నుల పండువగా అంగరంగ వైభవంగా జరిగాయి. గోకులాష్టమి సందర్భంగా జఫర్‌గడ్ పడమరకొండపై వెలసిన నారసింహుని ఉత్సవ విగ్రహాలను పూలతో అలంకరించిన రథంలోపెట్టి వీది వీధిలో ఘనంగా ఊరేగించుతారు. ప్రతి ఇంటిలోని మహిళలు మంగళహారతులతో తరలివచ్చి స్వామివారి ఉత్సవ విగ్రహాలను దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాంధీ సెంటర్‌లో నూనె, మెంతిపొడులతో పూయబడిన స్తంభం జారుడు కార్యక్రమాన్ని ముదిరాజ్‌యువకులు నిర్వహించారు. మండలకేంద్రంలోని వడ్డేగూడెం గ్రామంలో ఉట్టికొట్టే పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు జఫర్‌గడ్‌గ్రామ ప్రజానీకంతోపాటు చుట్టుపక్కల గ్రామాల వారు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

పాలకుర్తి, ఆగస్టు21, ప్రభాతవార్త:

బృందావన్ గార్డెన్స్‌లో మండలకేంద్రానికి చెందిన శ్రీపాద ఉప్పలాచారి కుమార్తె వివాహానికి అదేవిధంగా బషారత్ గార్డెన్‌లోజరిగిన రాయపర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన ఆలుగోజు వెంకన్నకుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆశీర్వదిం చారు. ఆయనవెంట టీఆర్ఎస్‌పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదాసు వెంకటేశ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు21, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్‌కుమార్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో రాష్ట్ర నాయకులు మాదాసువెంకటేశ్ పార్టీని పటిష్టపరుస్తున్న విధానాలకు ఆకర్షితులైన మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన



యువకులు ఆదివారం బీజేపీలో చేరారు. వారికి బీజేపీ రాష్ట్రనాయకులు మాదాసు వెంకటేశ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సింగపురం ఉదయ్‌కుమార్, చంద్రయ్య, బుంగ కుమారస్వామి, శ్రీరమణ, నల్లతీగల లక్ష్మయ్య, కనికరం కుమార్,ఏలియా, తోకల హరీష్, మేడ తరుణ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, బీజేవైఎం



## కోదండరామస్వామి దేవాలయంలో కృష్ణాష్టమివేడుకలు



లింగాలఘణపురం, ప్రభాతవార్త:

లింగాల ఘణపురం మండలం నవాబుపేట గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో ప్రతీ సంవత్సరం కృష్ణాష్టమి రోజు కాకుండా దశమి రోజు ఇక్కడ చేయడం ఆనవాయితీ ప్రకారం పూర్వకాలం నుంచి ఉట్లు కొట్టడం జరుగుతుంది. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఈవో శేషుభారతి ఆధ్వర్యంలో నిర్వహించగా, సంబంధిత అధికారి కుర్రెముల మోహన్, ఆలయ సిబ్బంది, పూజారులు, గ్రామస్థులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామాలయం నుంచి శివాలయం వరకు ఊరేగింపుగా ఉత్సవ మూర్తులతో స్వామివారి పల్లకిసేవను పద్మశాలి వాహనకార్లు నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని గ్రామపంచాయతీ చౌరస్తావద్ద ముదిరాజ్‌కులస్తులు, గ్రామస్తులు పాల్గొని కృష్ణాష్టమి ఉట్టివేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బూడిదజయరాజేశ్వర్, తండకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## మెకానిక్ కుటుంబానికి ఆర్థికసహాయం

పాలకుర్తి, ఆగస్టు21, ప్రభాతవార్త:

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన మెకానిక్ జి.నర్సయ్య గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందడంతో తోటి మెకానిక్‌లు ఆదివారం ఆ కుటుంబానికి ఆర్థికసహాయం అందచేశారు. నర్సయ్యకుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారన్న విషయం తెలుసుకున్న తోటి మెకానిక్‌లు బక్కెర రవి, కారుపోతుల శ్రీనివాస్, సోమనర్సయ్య, యాదగిరి, ఉపేందర్, సుధాకర్, దేవయ్య, సోమన్న, ఆంజనేయులు, మరికొంతమంది సిబ్బంది తమకు తోచిన ఆర్థికసహాయంగా రూ.20వేల నగదును నర్సయ్యకుటుంబానికి అందచేసినట్లు మెకానిక్‌లు తెలిపారు.



## మహాగణపతి దేవాలయంలో ఉత్సవాలు ప్రారంభం



జనగామ టౌన్, ఆగస్టు21, ప్రభాతవార్త:

జనగామ జిల్లా కేంద్రంలోని గణేష్‌వార్డులోని సిద్ది బుద్ది సమేత మహాగణపతి దేవాలయంలో మహా ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఆదివారం పందిరి గుంజ శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు అధ్యక్షులు దోర్నాల రమేష్ తెలిపారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమం దోర్నాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమంలో ప్రేమలతారెడ్డి, జిల్లా సత్యనారాయణ, దాసరి శ్రీనివాసులు, ఆలేటి నరేందర్, ఉపాధ్యక్షులు చింతకింది వేణు, సెక్రటరీ లగిశెట్టి కృష్ణ, ట్రెజరర్ గర్దాస్‌మురళి, ప్రధాన సలహాదారులు లగిశెట్టి ప్రభాకర్, ప్రధాన కార్యకర్తలు చింతకింది శ్రీహరి, గొంగిడి చిరంజీవులు, గొంగిడి లక్ష్మణ్, బూరెల రామకృష్ణ, మధు, కొట్కొజు రవీందర్, చింతకింది సతీష్ కార్యకర్తల సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## బహిరంగ సభకు పెద్దఎత్తున బీజేపీ కార్యకర్తలు

బచ్చన్నపేట, ఆగస్టు21, ప్రభాతవార్త:

మునుగోడులో జరుగుతున్న భారీ బహిరంగ సభకు పెద్దఎత్తున బచ్చన్నపేట మండల బీజేపీ కార్యకర్తలు,నాయకులు తరలివెళ్లారు. మండలకేంద్రం నుంచి మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డిఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బీరప్ప మునుగోడులో భారీ బహిరంగ సభకు జెండా ఊపి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీగా వాహనాలను తరలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకుడు బల్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, ఉపాధ్యక్షుడు పోతుల వెంకటేశ్,కిసాన్‌మోర్చ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీటీసీ నీల శైలజ రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గీస సందీప్, శీలంకోటి రాజు, జలంధర్, రవీంద్రచారి, రమేష్‌రెడ్డి, రామచంద్రం పాల్గొన్నారు.

### దేవరుప్పులలో..:

మునుగోడు నియోజకవర్గా కేంద్రంలో జరుగుతున్న అమిత్‌షా బహిరంగ సభకు దేవరుప్పుల మండల బీజేపీనాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్రనాయకులు లేగ రాంమోహన్‌రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్‌గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పెద్దగోని రాజు, సంగిరాజు, కరుణాకర్, రంజిత్, భాస్కర్, మహేష్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## బీసీ ప్రిన్సిపాల్‌సెక్రటరీ బుర్ర వెంకటేశంకు సమస్యలపై వినతి



జనగామ టౌన్, ఆగస్టు21, ప్రభాతవార్త:

నాయిబ్రాహ్మణుల సమస్యలు, వృత్తిపై పన్ను విధిస్తున్న విషయమై బీసీ ప్రిన్సిపాల్‌సెక్రటరీ బుర్రం వెంకటేశంను కలిసి వినతిపత్రం అందచేసినట్లు జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్, రాజు తెలిపారు. ఈసందర్భంగా అభినాష్, రాజు మాట్లాడుతూ ప్రభుత్వం నాయిబ్రాహ్మణులపట్ల చిన్నచూపు చూస్తుందని, నాయిబ్రాహ్మణుల సమస్యలు పట్టించుకోకుండా వృత్తిపరంగా పన్ను విధిస్తు ఇబ్బందులకు గురిచేస్తున్నందున ఆదివారం బీసీ ప్రిన్సిపాల్‌సెక్రటరీ బుర్రంవెంకటేశంను కలిసి సమస్యలు విన్నవిస్తూ వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన బుర్ర వెంకటేశం ప్రభుత్వం తరుపున సమస్యలపరిష్కారం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారన్నారు.

## ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమం

తల్లాడ, ఆగష్టు 21, ప్రబాతవార్త

వజ్రోత్సవ కార్యక్రమంలో బాగంగా మండలంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. అన్నారుగూడెం, గోపాలపేట, మల్లారం, కలకొడిమ, బస్వాపురం, తల్లాడలలో మొక్కలు నాటే ప్రక్రియను ఎండివో రవీంద్రారెడ్డి పర్యవేక్షించారు. కలకొడిమ, బస్వాపురంలలో ఎపివో కోటయ్య పర్యవేక్షించగా కార్యక్రమంలో ఈసి నజీర్, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు

# వజ్రోత్సవాల్లో భాగంగా హరితహారం

**రాయపర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త**
75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్స వాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో సర్పంచ్ గారే నర్సయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక ఎంపిటిసి ఐత రామ్‌చందర్, ఎంపివో రాంమోహన్, వెటర్నరి డా. శృతి, ఏపీవో కుమార్‌గౌడ్, అధికారులు, గ్రామ పార్టీ అద్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ మండల నాయకులు గజవెల్లి శేఖర్, చందు మల్లేష్, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.





# ఆసరా పింఛన్ల గుర్తింపు కార్డులు పంపిణీ

## పార్టీలకతీతంగా పారదర్శకంగా ఆసరా పెన్సన్లు

## రానివారు ఆందోళన చెందకుండా ఆన్‌లైన్ చేసుకోవాలి

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**నడికూడ,ప్రభాతవార్త:**
హన్మకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి ఆసరా పెన్షన్ కార్డులు లబ్దిదారులకు పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి అద్యక్షతన గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధికారులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెలే య్ మాట్లాడుతూ ఆగష్టు 15 స్వాతంత్ర్య వజ్రోత్స వాల సందర్బంగా ఆసరా పెన్సన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 48 మందికి ఇవ్వడం జరుగుతుందని రాని వారు అధైర్యపడొద్దని ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్సన్లు పార్టీలకతీతంగా పారదర్శకంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఆసరా పెన్షన్‌లతో వృద్దుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. 3 సంవత్సరాల క్రితమే 57 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరి పెన్సన్లు ఇస్తామని చెప్పడం జరిగింది కరోనా మహమ్మారి వల్ల ఆర్దిక మాంద్యం ఏర్పడి ఇబ్బందులు ఏర్పడడం ఎదుర్కోవడం జరిగిందన్నారు. కొట్లాడి సాదించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీలకు అతీతంగా పారద్శకంగా పెన్సన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

అర్హులందరికి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందివ్వడమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజల అబివృద్దే ధ్యేయంగా తెరాస ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పెన్సన్ రాని వారు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతీ ఒక్కరు ఆన్‌లైన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మచ్చ అనసూర్య,జెడ్పీటిసి కోడెపాక సుమలత, వైస్ ఎంపిపి చందా కుమారస్వామి టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి,ప్రదాన కార్యదర్శి గణపతిరెడ్డి,సొసైటి చైర్మన్ లింగమూర్తి, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,ఎంపిఓ అఫ్జల్,గ్రామ కార్యదర్శి, కమిటి సభ్యులు,రైతుబందు,దళితబందు కమిటి సభ్యులు,టీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు. నడికూడ మండల బీజేపి అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆసరా పెన్షన్ కార్డు తీసుకోవడంతో తెలంగాణలో సంక్షేమ పథకాలు పార్టీల బేదం లేకుండా అందరికి అందుతున్నాయని టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తెలుపుతున్నారు.





# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**
వాతావరణ సమతౌల్యత పరిరక్షణ వాతావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్స వాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15వేల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ రజిని కిషన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమంలో ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటస్వామి, వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని 11వ వార్డు అంగడిరోడ్డులో గల గిరిజన సొసైటి ఆవరణంలో వార్డు కౌన్సిలర్ గంప సునిత రఘునాథ్‌లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌రావుగౌడ్, మున్సిపల్ అకౌంట్ ఆఫీసర్ రజిని తదితరులు పాల్గొన్నారు.

**లక్నెపెల్లిలో....**
స్వాతంత్ర్య వజ్రోత్స వాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్నెపల్లి గ్రామంలో ఇన్‌చార్జి ఎంపిడివో సునిల్ రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, సర్పంచ్ గొడిశాల రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.





# జర్నలిస్టుల ఫ్రీడమ్‌రన్‌లో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు21, ప్రభాతవార్త:**
వజ్రోత్స వంలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ర్యాలీని సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం జర్నలిస్టులు నిర్వహిస్తున్న ఫ్రీడమ్ రన్‌లో పాలకుర్తి నుంచి హన్మకొండకు వెళ్లతున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల వెలికితీతలో తమదైన శైలిలో పనిచేస్తున్న జర్నలిస్టులు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఫ్రీడం రన్‌కార్యక్రమాన్ని చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ శ్రావణ్‌కుమార్, జర్నలిస్టులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్, జర్నలిస్టులు నాగన్న, తాళ్లపల్లి బాబు, మండల మోహన్, అక్కినపల్లి అంజయ్య, ఉబ్బని మల్లేశం, చిలగాని విజయ్, అర్జున్, బోసుశివ, వంగశ్రీనివాస్, సదానందం, రవి, రాజు, జోసఫ్, రంజిత్, సత్యం, మారపాక శ్రీనివాస్, నిపున్ పాల్గొన్నారు.

# రాష్టస్థాయి అథ్లెటిక్స్‌కు దీప్తిమాధురి

**గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త**



రా ష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గూడూరుకు చెందిన చంద్రగిరి దీప్తి మాధురి ఎంపికయ్యారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 14 సంవత్సరాల లోపు బాలికల షాట్‌పుట్ విభాగంలో ప్రథమస్థానం సాధించిన దీప్తి మాధురిని ఈనెల 24, 25 తేదీల్లో మెదక్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఎంపిక చేసిందని దీప్త తండ్రి, కోచ్ శివకుమార్ తెలిపారు. కాగా రాష్టస్థాయి పోటీలకు ఎంపికైన దీప్తిమాధురిని పలువురు అభినందించారు.

# బీసీ సెల్ సహాయ కార్యదర్శిగా అశోక్

**చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ అనుబంధ బీసీ సెల్ మండల సహాయ కార్యదర్శిగా మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన ఆకుల అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ల రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్‌లు ఇతనిని నియమిస్తున్న ట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేస్తూ అందరి సహకారంతో పార్టీని భలోపేతం చేస్తామన్నారు. కాగా తనపై నమ్మకంతో మండల సహాయ కార్యదర్శిగా నియమించడం పట్ల అశోక్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

**నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**
మండల కేంద్రానికి చెందిన కోడూరి కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి ఒకటో వార్డు సభ్యుడు టిఆర్ఎస్ నాయకుడు పరికి నవీన్ 50 కిలోల బియ్యాన్ని అందజేయడంతో పాటు ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.వీరి వెంట మామిడి వేణు, పొడేటి కిషోర్, కోడూరి శ్రీను, చందు, అజయ్, ఏసేబ్, ఉన్నారు.



# ప్రకృతి ఒడిలో కజ్జర్ల గ్రామం..

ఆదిలాబాద్ వార్త

## చుట్టు పచ్చని వాతావరణం - ఆదర్శంగా నిలుస్తున్న గ్రామ సర్పంచ్







**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

చట్టు పక్కల పచ్చని వాతావరణం.. చెరువులు చూస్తే ఆ గ్రామం ఎంతో ఆందంగా కనిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకాలు ప్రవేశ పెట్టిన ఆ పథకాలను గ్రామంలో అమలు పరుస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు. పలు గ్రామాలకు ఆదర్శనంగా నిలుస్తోంది తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న గ్రామ అభివృద్ధి పథకాలను ముందుకు తీసుకెళ్తే 75వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కజ్జర్ల గ్రామ సర్పంచ్ మొట్టే వెంకటమ్మ కిరణ్‌కుమార్‌లకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదగా ఉత్తమ సర్పంచ్‌గా అవార్డును ఆందుకున్నారు. గ్రామంలోని ప్రతి వీధి వీధిన సీసీ రోడ్లను నిర్మించారు. మురికి నీరు కోసం నాలాలను కట్టించారు. గ్రామంలోని ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ ముందుండి నడిపిస్తున్నారు. గ్రామ పంచాయతీ ఆవరణలోనే పక్కనే మినీ పార్క్, రైతు వేదికను కట్టించారు. గ్రామస్తులు, పిల్లలు, వృద్ధులు సాయంత్రం, ఉదయం వేళల్లో పార్కుకు వెళ్లి మానసికోల్లాసాన్ని పొందుతున్నారు. ఎప్పుడో కొన్ని సంవత్సరాల క్రితం రైతులు పంట పొలాల్లో విశ్రాంతి తీసుకోవడానికి సోప్ప గడ్డితో కట్టెలతో గుడిసెలను ఏర్పాటు చేసుకునే వారు. కానీ ఇప్పుడున్న పొలాలలో గానీ, గ్రామాల్లో గానీ ఎక్కడ కనబడవు. అందు కోసమే కజ్జర్ల గ్రామంలో మినీ పార్కును ఏర్పాటు చేశారు. ఆ పార్కులో విశ్రాంతి తీసుకోవడానికి సొప్ప షెడ్‌లను ఏర్పాటు చేయించారు. మినీ పార్కులో మొక్కలతో ఆకుపచ్చని చీరలాగా ఏడు రంగుల ఇంద్రధనస్సులాగా ఎప్పుడు పచ్చదనాన్ని చూస్తూ రంగు రంగుల పువ్వులు పూస్తూ స్థానికులను కనువిందు చూస్తుంటాయి. మినీ పార్కుల పండ్ల చెట్లను కూడా పెట్టించారు. గ్రామాలను సుందరీకరణగా మార్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, కేసీఆర్, కేటీఆర్‌పై ఉన్న అభిమానాన్ని చూపించేలా పెద్ద బండరాళ్లపై కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలను కలర్ పెయింటింగ్‌లతో వేయించారు. కరోనా సమయంలో విపత్కర పరిస్థితుల్లో కూడా గ్రామంలోని ఎక్కువ కరోనా కేసులు కాకుండా ప్రతి రోజు ప్రజలకు అవగాహన కల్పిస్తూ పొలల్లో మందులు పిచికారి చేసే మిషన్ వాహనంతో గ్రామ వీధులలో రోజు రోజు శానిటేషన్ చేయించి గ్రామ ప్రజలకు ఎటువంటి ప్రాణహాని లేకుండా చూశారు. గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులు ప్రతి ఇంటికి వెళ్లి పంచాయతీ ట్రాక్టర్‌లో తడి చెత్త పొడి చెత్త తీసుకెళ్లేవారు. తడిపొడి చెత్తను వేర్వేరుగా చేసి వ్యర్థ పదార్లాను సమర్ధవంతంగా ఉపయోగించి ద్వారా వర్మి కంపోస్టు ఎరువును తయారు చేస్తున్నారు. ఇలా ఎరువులు తయారు చేసి వేళల సంఖ్యలో పండ్ల మొక్కలకు ఎరువులను అందిస్తున్నారు. ఈ గ్రామంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా అనేక కార్యక్రమాలు చేస్తూ ఇంటింటికీ మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు కట్టించి ఆదర్శగ్రామంగా నిలవడంతో ఈ గ్రామాన్ని ఓడీఎఫ్ ప్లస్ గ్రామంగా గుర్తించి ఈ గ్రామాభివృద్ధి గురించి షార్ట్ ఫీలిం కూడా తీయడం జరిగింది.









### గ్రామస్తుల సహకారంతోనే ఈ అవార్డు దక్కింది...

**- వెంకటమ్మ కిరణ్‌కుమార్, సర్పంచ్, కజ్జర్ల**

ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను ముందుకు తీసుకెళ్లడానికి చురుగ్గా పని చేశాను. గ్రామంలో అభివృద్ధి జరిగిందంటే దానికి మూల కారణం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కృషి తెలిపారు. మండల అధికారులు, గ్రామస్తుల సహకారంతోనే మా గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని తెలిపారు. ఉత్తమ సర్పంచ్ అవార్డు రావడానికి కృషి చేసిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అడవులపై ఆదివాసులకు హక్కులు స్వరాజ్యంతోనే సాధ్యం

**- దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్**



**కెరమెరి, ప్రభాతవార్త**

అడవులపై ఆదివాసీలకు బీసి, ఎస్సీ, ఎస్టీల స్వరాజ్యంలోనే సాధ్యమవుతుందని డీఎస్‌పి (దళిత శక్తి ప్రోగ్రాం) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారధన్ మహరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చేరుకున్న 10 వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర సందర్భంగా మాట్లాడారు. ఆదివాసిలు దళితులైన అమాయక ప్రజలు నివసిస్తున్న ఈ ఏజెన్సి ప్రాంతంలో అనేక ఉద్యమాలు ,అగ్రవర్ణ రాజకీయ పార్టీలు సభలు సమావేశాలు నిర్వహించి ఏ ఒక్క నాయకుడు ఏ ఒక్క పార్టీ బీసి, ఎస్సీ, ఎస్టీలు రాజ్యంలోకి రావాలని అనలేదని అన్నారు. ఆదివాసిలు అధికారంలోకి రావాలని ఏనాడు చెప్పలేదని పేర్కొన్నారు. అందువల్లనే తెలంగాణలో రెడ్డి వెలమల రాజ్యాన్ని కూల్చి దళిత గిరిజన బీసిల స్వరాజ్యాన్ని సాధించుకుందామని అన్నారు. తెలంగాణలో మూడు కోట్ల మంది బీసి, ఎస్సీ, ఎస్టీలైన అట్టడుగు కులాల వారు అధికారంలోకి రానంత వరకు వారి బ్రతుకులు చీకటి మయమైనని పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి 10 వేల కిలోమీటర్ల జ్వరాజ్య పాదయాత్ర అని అన్నారు. ఈ క్యాక్రమంలో డీఎస్‌పి ఉపాధ్యాక్షులు గణేష్, రాష్ట్ర కార్యదర్శి వంశీ, జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, వెంకటేష్, సురేష్, వెంకన్న, బీసి, ఎస్సీ, ఎస్టీ ప్రజలు పాల్గొన్నారు.

# మూడో గ్రాండ్ టెస్టుకు స్పందన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కోనేరుచారిటబుల్‌ట్రస్టు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో సిర్పూర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ మూడో గ్రాండ్ టెస్టును ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ గ్రాండ్ టెస్టుకు పట్టణ ఎస్‌హెచ్‌ఓ రవీందర్ పాల్గొని ప్రశ్నాపత్రాన్ని అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనేరుచారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థుల కోసం నిపుణులైన రాష్ట్ర స్థాయి అధ్యాపకులచే 61 రోజుల ఉచిత పోలీస్ శిక్షణ నిర్వహించడం అభినందనీమని అన్నారు. అనంతరం అభ్యర్థులకు పరీక్షలపై పలు సూచనలు చేశారు. ఈనెల 28న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పోలీసు కానిస్టేబుల్ పరీక్షలకు గ్రాండ్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహం, ఉపాధ్యాయులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు, రవికుమార్, కొయ్యాడ శ్రీనివాస్, రమేష్, కల్వల శంకర్, వేణు,రియాజ్, తదితరులు పాల్గొన్నారు.





## నిర్మల్ వార్త



# సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం

లక్ష్మణచందా,ప్రభాతవార్త

భారత స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు వేడుకలలోభాగంగా ఆదివారం మండల కేంద్రంలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మాత ఆలయ సమీపంలో ఎంపిపి అడ్వల పద్మ, జడ్పిటిసి ఓస రాజేశ్వర్, ఎంపిడిఓ శేఖర్, ఎంపిఓ నసిరుద్దీన్‌లు మొక్కలు నాటారు. సుమారు వందమంది గ్రామస్థులు చెరువు మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురగంటి ముత్యంరెడ్డి,కోఆప్షన్ సభ్యుడు సిరాజుద్దీన్, ఎంపిడిఓ శేఖర్, ఎంపిఓ నసిరుద్దీన్‌లు పాల్గొన్నారు.



# స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణకు హరితహారం

సిర్పూర్(టి),ప్రభాతవార్త

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం సిర్పూర్(టి) మండల కేంద్రంలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో సిర్పూర్(టి) సర్పంచ్ తఫియా పర్వీన్ కిజర్ హుస్సేన్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేశ్వర్, ఉప సర్పంచ్ తోట మహేష్, ఎంపిటిసి సోహెల్ హైమద్, వార్డు సభ్యులు ఇఫాత్ హుస్సేన్, సంతోష్, మోహిజ్, ఏపీఓ రాంమోహన్, నాయకులు కారం నాని, మోహన్, రాజేశ్వర్ , శంకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది శేఖర్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# విలేకరులకు సన్మానం

లక్ష్మణచందా,ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న వివిధ పత్రికల విలేకరులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధిలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమన్నారు. మండల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధిలో భాగమవుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్, వీడిసి సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో హరితహారం..

వాంకిడి,ప్రభాతవార్త

వాంకిడి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్వతంత్ర భారత ద్విసప్తహ వేడుకల్లో భాగంగా ఆదివారం ఎంపిపి ముండె విమల బాయి 400 మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా రెండు మొక్కలు నాటినట్లయితే అవి వృక్షాలుగా మారి మంచి ఆక్సిజన్ నీడను మనకు అందజేస్తాయని అన్నారు. మొక్కలు నాటడం కాకుండా వాటి రక్షణ కూడా మనమే చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపివో శివకుమార్; గ్రామ పంచాయతీ కార్యదర్శి విలాస్, ఏపీఓ సాకీర్ హుస్సేన్, బిల్ కలెక్టర్ గోవిందు, టీఆర్ఎస్ నాయకులు దీపక్ ముండే, వార్డు సభ్యులు, దేవాజి, గంగుబాయి, గౌసియా, తదితరులు పాల్గొన్నారు.



# మహిళ ఆత్మహత్య

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

మండలంలోని సత్తన్ పల్లి గ్రామానికి చెందిన ఏనుగుల సుజాత (45) అను మహిళ జీవితం మీద విరక్తి చెంది బావిలో దూకి చనిపోయినట్లు ఖానాపూర్ ఎస్ఐ రజనికాంత్ ఎలిపారు. వివరాల్లోకి వెళితే... మృతురాలి భర్త గంగన్న త 20 సంవత్సరాల క్రితం ఆమె భర్త చనిపోయినాడు. ఆమెకు ఉన్న ఒక్క కుమార్తెకు గత 3 సంవత్సరాల క్రితం పెళ్లి చేసినది. ఆమె ఒక్కతే ఒంటరిగా ఉంటు నివసిస్తు గత నెల రోజుల నుండి ఆమెకు మతిస్థిమితం లేకపోవడంతో ఎప్పుడు తన బంధువులకు బావిలో చనిపోతానని చెబుతుండేది అని అన్నారు. ఆమె బంధువులు ఆమెను అలచేయవద్దని సముదాయించినప్పటికి ఆమె జీవితంపై విరక్తి చెంది ఆదివారం రోజున అర్థరాత్రి సత్తన్ పల్లి గ్రామ శివారున గల జక్కుల నడిపి భీమన్న వ్యవసాయ బావిలో పడి చనిపోయినది. ఆమె తమ్ముడు సీర్ల భీమన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖానాపూర్ ఎస్ఐ తెలిపారు.



# వజ్రోత్సవాల్లో భాగంగా హరితహారం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా చింతగూడ కోయవాగు గ్రామంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో ఆదివారం ప్రత్యేక హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్,మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, కోయవాగు గ్రామ ఉప సర్పంచ్ ఆదె రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి గీత, పాఠశాల ప్రిన్సిపల్ వెంకట ప్రసాద్, వార్డు సభ్యులు జాగరి నాగమణి, నాయకులు కలీం, దారబాపు, విలాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

# ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**- జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తాం - మెడికల్ కాలేజిలో 15 శాతం రిజర్వేషన్లు అడిగాం**

**- సింగరేణి డైరెక్టర్ ఎన్.బలరాం**





నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని సింగరేణి డైరెక్టర్ ఎన్.బలరాం అన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్‌సిఓఏ క్లబ్ ఆవరణలో 55 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఏసి ఫంక్షన్ హాలన్‌ను సింగరేణి డైరెక్టర్ ఎన్.బలరాం శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఇతర యూనివర్సిటీలు ఇస్తున్నట్లుగానే మెడికల్ కాలేజిలో సింగరేణి ఉద్యోగుల వారసులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగినట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం లాభాలు ఎంత అనేది ఇంకా పూర్తి స్పష్టత రాలేదని, గతంలో కంటే మెరుగైన లాభాలు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు



లేవని, వివిధ సంస్థల నుండి రావాల్సిన బకాయిలు వస్తున్నాయని అన్నారు. సింగరేణి సంస్థ సోలార్ విద్యుత్ ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహిస్తామని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు దళారుల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం ఫంక్షన్ హాల్ ఆవరణలో డైరెక్టర్ బలరాం, జియం, అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, ఎస్వోటు డైరెక్టర్ రవి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్వోటు జియం గోపాల్ సింగ్, క్లబ్ సెక్రెటరీ సంతోష్ కుమార్, డిజియం (సివిల్) శివరావు, డిజియం (పర్సనల్) పి.గోవిందరాజు, ఐకె ఓసిపి పిఓ రాజేశ్వర్ రెడ్డి, ఏజెంట్ సత్యనారాయణ, ఏజియం (ఫైనాన్స్) మరళీధర్, డిజియం (సిహెచ్‌పి) డివి రావు, క్వాలిటీ ఇంచార్జ్ కె.వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

ముధోల్,ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు తమ వంతు సామాజిక బాధ్యతగా భాస్వాములు కావాలని తహసీల్దార్ కె. శ్యామ్ సుందర్ అన్నారు. ఆదివారం భారతదేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మ ండల కేంద్రమైన ముధోల్‌తో పాటు తరోడ గ్రామాల్లోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో ప్రజా ప్రతినిధులు, అధకిఆరులు ప్రత్యేక హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీళులన పోశారు. గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాల్లో ప్రతినిధులు, నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరన పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. సమాజంలో ప్రతీ ఒక్కరు దేవ స్వతంత్రం కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న మహనీయులను స్మరించుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్‌బాబు, ముదోల్ ఎస్ఐ తిరుపతి,సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, తరోడా సర్పంచ్ శ్వేత రవికిరణ్‌గౌడ్, సర్పంచ్ లాలాబాయి రాజన్న, ఎంపిటిసి సభ్యుడు గంగాధర్, ఐకెపి ఏపీఎం అశోక్, స్వయం సహాయ సంఘాల సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మాలేగాంలో ఘనంగా వర్షావాస్ కార్యక్రమం

కుభీర్ ,ప్రభాతవార్త

కుభీర్ మండల కేంద్రంలోని మాలేగాం గ్రామంలో భారతీయ బౌద్ధ మహాసభ 8వ వర్షావాస్ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. గౌతమబుద్ధుడు 2500 సంవత్సరాల క్రితం తన భారతీయ ప్రజల కోసం తన జ్ఞానాన్ని ప్రజల్లోకి ప్రబోధించడం శాంతిమార్గంను బోధించినాడు. ఈకార్యక్రమంలో సభా అధ్యక్షుడు సాంగే సట్వాజి, ముధోల్ తాలూకా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షుడు రామారావు, కేంద్రీయ శిక్షక్ అంబారావు వాగ్మారె, దిలిప్ కాంబ్లె, మాజి సామినేర్ అధ్యక్షుడు గంగాధర్, కుభీర్ అధ్యక్షుడు గంగాదర్, ఆనంద్,సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.





# సమస్యల సాధనకై వీఆర్ఏల సమ్మె

ముధోల్,ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన ముదోల్‌లోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఏలు చేపట్టిన సమ్మె ఆదివారం 28వ రోజుకు చేరుకుంది. వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు వరగంటి రాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు నిరసనలు కొనసాగిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ప్రబుత్వం వీఆర్ఏల న్యాయమైన డిమాండల్లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి షేక్ అమిర్, వీఆర్ఏలు సాయినాథ్, సాయన్న, ధమ్మమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి

**- బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు గడపాలే ప్రభాకర్**

ముధోల్,ప్రభాతవార్త

ప్రజలు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ వైజ్ఞానిక మార్గంలో పయనించాలని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ గడపాలే అన్నారు. ఆదివారం భైంసా మండలంలోని వాలేగాం గ్రామంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు రాంచందర్ సంగమే ఆధ్వర్యంలో వర్షావాస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. వర్షావాస్‌లో సింబల్ ఆఫ్ నాలెడ్జ్ అనే అంశంపై ఉపాసకులను ఉద్దేశించి మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. బుద్ధుడి బోధనలు అనుసరించడం వల్ల మానసిక ప్రశాంతతను పొందవచ్చుని వెల్లడించారు. అష్టాంగ మార్గం, పది పారమితలను విధిగా పాటించాలని సూచించారు. వర్షావాస్ ప్రాముఖ్యతను వివరించారు. గ్రామంలో రాజ్యాంగ నిర్మాత, అన్నా బాహుసాటె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఐ రాష్ట్ర సంస్కార్ విభాగ ఉపాధ్యాక్షుడు వాగ్మరే నారాయణ, జిల్లా కమిటి సభ్యులు పండిత్ వార్గమరే కాలేవార్ శంకర్, మహిళ ఉపాధ్యాక్షులు సాగర్ బాయ్ కాలేవార్, జిల్లా ఆర్గనైజర్ కల్పన గడపాలే, వివిధ మండలాల బౌద్ధ వమాసభ అధ్యక్షులు, కార్యదర్శుళు , ఉపాసనకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్లటౌన్, ప్రభాతవార్త :** వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఒకట వార్డులోని సిరిసిల్ల పట్టణం రగుడు-చంద్రంపేటల మధ్య వనమహోత్సవం కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా వన మహోత్సవం కార్యక్రమం ద్వారా ఈరోజు జిల్లాలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో జిల్లాలో 3 లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 1 లక్షా 90 వేల మొక్కలు, అటవీశాఖ 1 లక్ష, వేములవాడ మున్సిపాలిటీ 84 వేలు, సిరిసిల్ల మున్సిపాలిటీ 31 వేలు సహా మిగతా ప్రభుత్వ శృాఖలన్నీ కలిపి మొత్తం మూడు లక్షల 80 వేల మొక్కలను నాటడం లక్ష్యంగా నిర్దేశించామని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు ఈ వన మహోత్సవంలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిందం చక్రపాణి, కౌన్సిలర్లు, పోచవేని సత్యం, పాతూరి రాజిరెడ్డి, ప్రజారోగ్య విభాగం కార్యనిర్వహక ఇంజనీర్ ప్రసాద్,



స్థానిక తహసీల్దార్ విజయ్ కుమార్, పర్యావరణ ఇంజనీర్ రఘు, మున్సిపల్ మేనేజర్ మీర్జా ఆలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**- పిఎసిసిఎస్ సిఈఓ వేణు మాధవ్**



**శంకరపట్నం, ప్రభాత వార్త:** మండలంలోని తాడికల్ గ్రామంలో ఆపరేటివ్ సొసైటి సీఈఓ వేణు మాధవ్ ఆధ్వర్యంలో ఆదివారం సంఘ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ..... మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. మొక్కలు నాటడం వలన పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సీఈవో వీరస్వామి, సిబ్బంది సతీష్, మహేందర్, రైతులు, నామ్ ప్రభాకర్, పొన్నం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులను స్మరించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యాం ప్రసాద్‌లాల్**



**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఎందరో అమరవీరులు చేసిన త్యాగాలకు ప్రతిఫలమని, వారిని స్మరించడం భారతీయుడిగా ప్రతి ఒక్కరి బాధ్యత అని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ అన్నారు. ఆదివారం ఫిలింభవన్‌లో భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కవితా సంకలనం ఆవిష్కరణ సభలో ముఖ్య అతిధిగా హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ద్విసప్తాహ వారోత్సవాల సంధర్భంగా 111 మంది స్వాతంత్ర్య సమర యోధులను స్మరిస్తూ వారికి తమ కవితలతో అక్షర నీరాజనాలందించిన కవులు అభినందనీయులన్నారు. భావి తరాలకు ఈ గ్రంథం స్వాతంత్ర్య సమరయోధుల గురించి తెలియజేసి స్వేచ్ఛా ఫలాలనందించిన ప్రతి ఒక్కరినీ స్మృతి పథంలో నిలుపుతుందన్నారు. కవితా సంకలనాన్ని వైరాగ్యం ప్రభాకర్ వెలువరించారు. ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలువకుంట రామకృష్ణ, అన్నాడి గజేందర్‌రెడ్డి, తుమ్మల శ్రీరాంరెడ్డి, నూజెట్టి రవీంద్రనాథ్, శ్రీరాముల మల్లిఖార్జున్, పోతు సత్యం, దూలం తిరుపతి, గంప ఉమాపతి, విలాసాగరం రవీందర్, గుండు రమణయ్య, కట్ట లక్ష్మణాచారి, కరిపె రాజకుమార్, బిరుదుల ప్రవీణ్, నడిమెట్ల రామయ్య, మల్లయ్య, మాసం సీమ, సయ్యద్ పర్వీన్ తదితరులున్నారు.

## 2.5లక్షల మొక్కలతో వన మహోత్సవ కార్యక్రమ నిర్వహణ

**- కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

మొదటి పేజీ తరువాయి



ఆదివారం స్థానిక మినీ ట్యాంక్ బండ్, రాఘవాపూర్ గ్రామాల్లో రహదారి పక్కన మొక్కలు నాటి కలెక్టర్ జిల్లాలో హరితహారం కింద వన మహోత్సవం కార్యక్రామన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమం కింద 2.5లక్షల మొక్కలు నాటుతున్నామని, ప్రతి గ్రామ పంచాయతీ మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నామని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో లక్ష మొక్కలు, మున్సిపాలిటీలలో 50వేల మొక్కలు, సింగరేణి కింద లక్ష మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ మొక్కలు నాటారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించి వాటి స్థానంలో మల్టీలేయర్ ప్లాంటేషన్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీధర్, జిల్లా అటవీ అధికారి శివయ్య, మున్సిపల్ కమీషనర్ తిరుపతి, ఎంపిడిఓ రాజు, సంబంధిత అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఔనత్యాన్ని చాటే విధంగా వజ్రోత్సవ వేడుకల నిర్వహణ

**- పెద్దపల్లి జిల్లాలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు గ్రాండ్ సక్సెస్**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర సంక్షేమ వాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మార్గదర్శనం జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ పర్యవేక్షణలో పెద్దపల్లి జిల్లాలో పక్షం రోజులుగా స్వతంత్ర ఔనత్యాన్ని చాటి చెప్పే విధంగా నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. పల్లెలు, పనట్టణాలు అనే తేడా లేకుండా అన్ని చోట్ల చేపట్టిన కార్యక్రమాలు దేశ భక్తి పూరిత వాతావరణంలో భారత స్వతంత్ర పోరాట స్ఫూర్తిని ప్రజలందరిలో మ ఏల్కొలిపేలా సమున్నతంగా, అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 9 నుంచి 21వ రకు నిర్వహించిన భారత స్వాతంత్ర వజ్రోత్సవ ద్విస్తాహం కార్యక్రమాలు విజయవంతంగా ముగిసినట్లు తెలిపారు. ఆగస్టు 9న ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ కార్యక్రమం, 10న వజ్రోత్సవ వన మహోత్సవంలో భాగంగా... గ్రామ గ్రామాన మొక్కలు నాటడం, ఫ్రీడమ్ పార్కుల ఏర్పాటు, 11న ఫ్రీడమ్ రన్ నిర్వహణ, ఆగస్టు




12న రాఖీ దినోత్సవం సందర్భంగా వివిధ మీడియా సంస్థల ద్వారా ప్రత్యేక వప్రజోత్సవ కార్య క్రమాల ప్రసారాలకు విజ్ఞప్తి, 13న విద్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ సామాజిక వర్గాల భాగస్వామ్యంతో వజ్రోత్సవ ఫ్రీడం ర్యాలీలు, ఆగస్టు 14న సాయంత్రం సాంస్కృతిక సారథి కళాకారులచే నియోజక వర్గ కేంద్రాల్లో ప్రత్యేక సాంస్కృతిక జానపద కార్యక్రమాలు, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, ఆగస్టు 16న ఏక కాలంలో తెలంగాణ వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన, సాయంత్రం కవి సమ్మేళనాలు, 17న రక్తదాన శిబిరాల నిర్వహణ, 18న ఫ్రీడమ్ కప్ పేరుతో క్రీడల నిర్వహణ, 19న దవఖానాలు, వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాలు, పండ్లు, స్వీట్ల పంపిణీ, 21న వన మహోత్సవంతో వేడుకలు ముగిసినట్లు తెలిపారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటేలా వజ్రోత్సవాల నిర్వహణ

**- కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజలందరిలో దేశభక్తిని ఐక్యతను పెంపొందించేలా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ కార్యక్రమాలను కరీంనగర్ జిల్లాలో వైభవోపేతంగా నిర్వహించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఆగస్టు 8 నుంచి మొదలుకుని ఆగస్టు 21 వరకు ఎంతో వైభవోపేతంగా జిల్లా వ్యాప్తంగా వజ్రోత్సవ ద్విసప్తాహ కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. 3, 08, 754 గృహాలలో ఇంటింటింటికీ జాతీయ జెండాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఫ్రీడం పార్కులను ఏర్పాటు చేసి 73 వేల మొక్కలు నాటామన్నారు. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో గాంధీ సినిమాను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని పిల్లలకు ఉచితంగా చూపించడం జరిగిందన్నారు. కవిసమ్మేళనం, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడా పోటీలు, రక్తదాన శిబిరాలు, వృద్ధులు, ప్రభుత్వాసుపత్రుల్లో పండ్లు, స్వీట్ల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగాలు, వారి పోరాట ఫలితంగా సాధించుకున్న భారత స్వాతంత్ర్య దేశభక్తి పూరిత వాతావరణంలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని చాటామన్నారు.



# వాహనాలకు ముందు వెనుక నెంబర్‌ప్లేట్ తప్పనిసరి

**- గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి**

**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** ద్విచక్ర వాహనాలకు, కార్లకు, ట్రాక్టర్లకు ఇతర ఏ వాహనాలకైనా ముందు వెనుక నెంబర్‌ప్లేట్స్ తప్పనిసరిగా ఉండాలని గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి అన్నారు. ఎస్సై దత్తాద్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే వాహనదారులు తప్పక ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, సరైన వాహన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. హెల్మెట్ లేకపోవడం వలనే ఎక్కువ బైక్ యాక్సిడెంట్‌లు జరుగుతున్నాయని, హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని తెలిపారు. నెంబర్ ప్లేట్స్‌పై అక్షరాలు సరిగ్గా కనిపించేటట్లు ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంగిస్తే ఊరుకునేది లేదని లేకుంటే భారీ జరిమానాలతో పటు వాహనాలు కూడా సీజ్ చేస్తామని వాహనాదారులను హెచ్చరించారు. ఆదివారం గొల్లపెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఇకనుండి రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి అన్నారు.